జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 15 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 07 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 06:31 PM.దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**చర్చలు విఫలం కావడంతో సమ్మె యథాతథం**

న్యూఢిల్లీ,మార్చి 14(ప్రజాజ్యోతి): బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె

మిగతా1 2లో..

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

**ఫెడరల్ కోర్టు తీర్పుపై సుప్రీంకు ట్రంప్**

వాషింగ్టన్,మార్చి 14(ప్రజాజ్యోతి): జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్

మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

**సంభాల్‌లో 46 ఏళ్ల తర్వాత సంబరాలు**

లక్నో,మార్చి 14(ప్రజాజ్యోతి): దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగులకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు

మిగతా 2లో..

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్

**రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక**

హైదరాబాద్,మార్చి 14(ప్రజాజ్యోతి): గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య

మిగతా 2లో..




## మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

**మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు**

హనుమకొండ, మార్చి14(ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్




నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

# కొలిక్కిరాని తెలంగాణ బీజేపీ అధ్యక్షపదవి

**బీసీ నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు**

**జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు**



తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.

న్యూఢిల్లీ,మార్చి 14(ప్రజాజ్యోతి): తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని

మిగతా 2లో..

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

**రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,మార్చి 14(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ

మిగతా 2లో..



## పాఠశాలల పిల్లలను టార్గెట్ చేసిన కిలేడీ

**మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం**

**పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి...**

వరంగల్,మార్చి 14(ప్రజాజ్యోతి): వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది.

మిగతా 2లో..

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

హైదరాబాద్,మార్చి 14(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదల య్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో

మిగతా 2లో..

## మా బంగారం తుప్ప పడుతోంది

**మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్ తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్,మార్చి 14(ప్రజాజ్యోతి): ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి,

మిగతా 2లో..

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టీటీడీ

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టీటీడీతో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- **బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు హెచ్చరిక**



తిరుమల,మార్చి 14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా?

- జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- చట్టసభలంటే విలువలేని బీఆర్ఎస్
- స్పీకర్‌నే నిందించి.. నిరసనలు చేయడమా
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

కామారెడ్డి,మార్చి 14(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు

మిగతా 2లో..



# సంపాదకీయం

## నేలవిడిచి సాముచేస్తున్న పాలకులు !

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉ ట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వల్లెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉ ద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

మొదటిపేజీ తరువాయి..

విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగ్గజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

## రైలు హైజాక్ ఉగ్రవాదుల వెనక భారత్ హస్తం

### పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్
### ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి14(ప్రజాజ్యోతి): బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది.

## కొలిక్కిరాని తెలంగాణ బీజేపీ అధ్యక్షపదవి

మొదటిపేజీ తరువాయి..

సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉ న్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

### పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
### వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
### నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
### గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
### పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
### పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,మార్చి14 ): ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్



మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు.

పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

## పాఠశాలల పిల్లలను టార్గెట్ చేసిన కిలేడీ

మొదటిపేజీ తరువాయి..

చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్

మొదటిపేజీ తరువాయి..

హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉ న్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని



కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్సులు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.



## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉ ంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉ ద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ంఎఃక్షఅ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉ ద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉ ద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

## మా బంగారం తుప్పు పడుతోంది

మొదటిపేజీ తరువాయి..

కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.



# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా హోలీ సంబురాలు

## పాల్గొన్న కలెక్టర్‌లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, పార్టీల నాయకులు













**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హోలీ సంబరాలు మి న్నంటా యి. ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందోత్సా హాల మధ్య హోలీ పండుగను ఘణంగా జరుపుకున్నారు. చి న్న, పెద్ద, ఆడ, మగ,తార త మ్య భేదాలు లేకుండా కలిసి క ట్టుగా జిల్లాలో హోలీ సంబురా లు జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగులు పూసుకుంటూ ఆనందోత్సా హాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు. పార్టీలు, కులాలు, మతాలు వేరైనా ఎలాంటి భేదాలు లే కుండా కలిసి కట్టుగా ఈ హోలీ సంబరాలు జరుపుకున్నారు. అను నిత్యం వివిధ పనుల్లో తీరిక లేకుండా ఉన్న అధికారు లు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఒక్క సారి వారి సమయాన్ని అనందోత్స హానికి కేటాయించారు. ఉద యం మార్నింగ్ వాక్ నుంచి మ ధ్యాహ్నం వరకు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ ఆనందోత్సా హాల మధ్య నృ త్యాలు చేస్తూ గడిపారు. ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని తమ క్యాంప్ కార్యాలయం వద్ద జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పా యల శంకర్ తదితరులు పెద్ద ఎత్తున ఆనందోత్సాహాలతో హోలీ పండుగ ను జరుపు కు న్నారు. ఒకరి పై ఒకరు రంగు లు పూసుకుంటూ ఆనం దో త్సాహాల మధ్య మిఠాయి లు తినిపించి శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం కొద్ది సేపు బాజా భజంత్రీ లతో నృత్యాలు చేశారు. కొద్ది సేపు సందడి చేసి అలరించారు. ఈ కార్యక్రమం లో పలువురు డిఎస్పీలు ఇతర సీఐలు, ఎస్సైలు, పోలీసు సి బ్బంది తోపాటు కలెక్టరేట్ సి బ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలలో సైతం కలెక్టర్‌లు, ఎ స్పీలు, ఎమ్మెల్యేలు ఈ సంబు రాల్లో పాల్గొని ఆనందోత్సహాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు.

**ఎమ్మెల్యే పాయల శంకర్ :** హోలీ పండగ ప్రతి ఒక్కరి జీవి తంలో వారి జీవితమంతారం గులమయంగా ఉండాలని, ఎలాంటి కష్టాలు లేకుండా భగ వంతుడు ప్రతి ఒక్కరిని సంతో షంగా ఉంచాలని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆ కాంక్షించారు. హోలీ పండుగ వేడుక లను శుక్రవారం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా హోలీ పాటలపై పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చే స్తూ సందడిగా గడిపారు. ప్రజ లకు హోలీ శుభాకాంక్షలు తెలి పారు.అదేవిధంగా జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ని ఎస్పీ అఖిల్ మహాజన్ ని కలిసి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం వద్ద.......:**

మహిళలు, నాయకులు, యు వకులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తన నివాసంలో ఘణంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ మండల కేంద్రంలోని తన నివాసం వద్ద హోలీ సం బురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియో జకవర్గంలోని మహిళలు, నా యకులు, యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే తో హోలీ పండుగను రంగులు పూస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ సైతం మహిళలకు, నాయ కులకు, యువకులకు రంగులు పూస్తూ హోలీ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, శాంతి యుత మార్గంలో అంద రూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని, పోలీసు వా రు సూచించిన తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి :** హోలీ పండుగను పురస్కరిం చు కుని తెలంగాణ కిసాన్ కాం గ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసం లో ఘణంగా హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. అనేక మంది నాయకులు, కా ర్యకర్తలు, అభిమానులు మ ర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు, శ్రేయోభి లాషులు కూడా ఈ సంబు రాలలో పాల్గొన్నారు.











## హోళి సంబరాల్లో పాల్గొన్న ఎస్సై ప్రవీణ్ కుమార్



**బేజ్జూర్ 14(ప్రజాజ్యోతి):** మండలంలో రాత్రి కామదహనం చేసి శుక్రవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.యువకులు పోలిసు స్టేషన్‌కువేళ్ళి ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.బ్యాండ్ బాజతో రంగులు చల్లుకుంటూ ఆనందాల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా హోలీ సంబరాలు





**మంచిర్యాలజిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హోలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహోలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావ్రిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్, ఎస్.ఐ, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు





**బోథ్, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల వ్యాప్తంగా ప్రజలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంతోషాల నడుమ సందడి చేస్తూ సంబరాల కేలి అయిన హోలీని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో బోథ్ పోలీస్ శాఖ వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని దన్నూరు బి గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకతీతంగా తిరొక్క రంగులను చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బోథ్ శిక్షణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పలు గ్రామాలను పర్యవేక్షించే క్రమంలో దన్నూరు బి గ్రామంలోని యువత కు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ పాటిస్తూ అందరూ కలిసి ఆనందాలు నడుమ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ , దిశెట్టి శ్రీనివాస్, కళ్యాణ్, యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబరన్ని అంటిన హోలీ సంబరాలు







**బెల్లంపల్లి, మార్చి 14(ప్రజాజ్యోతి) :** హోలీ పండుగ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని ప్రజలతో కార్యకర్తలతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలు సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని కోరారు. వారితో పాటు బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ,బెల్లంపల్లి టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అలీ భాయ్, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసెల మణి వార్డు ప్రెసిడెంట్లుమద్దెల గోపి,పైడిమల్ల చంద్రశేఖర్, రాజాం, ధర్మేందర్ నాయకులు దాసరి సతీష్, బెద్దల మహేందర్, సోము,సతీష్,మహేష్,సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో హోరెత్తిన హోలీ

- జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు
- జర్నలిస్టు సంఘాలతో ఎస్పీ ఆనందోత్సవాలు



వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (ప్రజా జ్యోతి): హిందువులు జరుపుకునే పండుగల్లో ఒకటిగా చెప్పుకోదగ్గ హోలీ పండుగను శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ అత్యంత వైభవంగా ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాలోని జర్నలిస్టు సంఘాలు ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు, జర్నలిస్టులు ఎస్పీ కార్యాలయంలో రంగులు చల్లుకొని ఆటపాటలు కేరింతల తో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందాన్ని అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ఈ హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగిందని అన్నారు. ఈ పండుగ కేవలం రంగులు చల్లుకోవడం మాత్రమే కాకుండా అనేక పురాణ గాధలతో ముడిపడి ఉందని హోలీ పండుగ శివుని కామ దహనం రంగులు ఆటలు వంటి విశేషాలతో ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఈ పండుగ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా చరిత్రలో నిలిచిపోయిందని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘటించారు. తెలుగు నాట ఈ పండుగను కాముని పౌర్ణమి లేదా హోలీ పండుగగా ప్రజలు జరుపుకుంటారని అన్నారు. హోలీ పండుగ అంటే ఒకరోజు ముందు కామ దహనం చేసి మరుసటి రోజు హోలీ పండుగను దేశవ్యాప్తంగా జరుపుకోవడం విశేషం అని అన్నారు. ప్రతి సంవత్సరం పాల్గనమాసం మాసంలో శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొంతమంది పోలీసులు మాత్రమే హోలీ ఉత్సవాలను జరుపుకున్నారని అని మిగతా పోలీసులు మొత్తం కూడా హోలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నము కావడం విశేషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి, మదనాపూర్ ఎస్ఐ శేఖర్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ జయన్న, తోపాటు ఎస్సైలు, కానిస్టేబుల్స్, రాష్ట్రంలో అతిపెద్ద ఐజెయు జర్నలిస్టు యూనియన్ కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ తో పాటు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతినిధి కే, రవిశంకర్ గౌడ్ తోపాటుసీనియర్ జర్నలిస్టులు రాజు, బొడ్డు లక్ష్మణ్, ప్రశాంత్, జయ ప్రకాష్, రమేష్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్,తో పాటు తదితర జర్నలిస్టులు అధిక సంఖ్యలో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా హోలీ వేడుకలు

రంగుల్లో తడిసి ముద్దయిన చిన్నారులు



నర్వమర్చి 14 (ప్రజాజ్యోతి) నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, గ్రామాలలో శుక్రవారం హోలీ పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. వాలీ వేడుకలు నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికోడు, జంగం రెడ్డి పల్లి, పాతర్చెడు, లంకాల, యాంకి, పెద్ద కడుమూర్ తదితర గ్రామాలలోని గల్లీలు రంగుల మాయంగా మారాయి. రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ ఘనంగా జరిపారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషకరమైన వాతావరణంలో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. చిన్న పిల్లలు రంగు తుపాకీలతో, పెద్దరకం సిరంజీ లతో తమ తోటి వారిపై రంగు నీళ్ళను పిచికారీ చేస్తూ కేరింతలు వేశారు. స్నేహితులు శ్రేయోభిలాషులు అందరూ బృందంగా తిరుగుతూ హోలీ రంగుల్లో తడిసి ముద్దయ్యారు. గల్లీ గల్లీలో రంగులు పులుముకుని, పిల్లలు ఆనంద ఉత్సవంగా జరుపుకున్నారు.

# గిరిజన తండాల్లో ఘనంగా హోలీ సంబరాలు

- ప్రకృతి ఆరాధకులు గిరిజనులే - మూడావత్ గోవింద్ నాయక్





నాగర్కర్నూల్, మార్చి 14 ప్రజా జ్యోతి ప్రకృతి ఆరాధకులు గిరిజనులేనని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మూడవ గోవింద నాయక్ అన్నారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని బిజినేపల్లి మండల పరిధిలోని గిరిజన తండాల్లో హోలీ సంబరాలను జరుపుకునేందుకు చిన్న పీరు తాండల్లో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద నాయక్ శుక్రవారం హోలీ ప్రత్యేక వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంతానికి ప్రత్యేక పుష్పాలు పూయడంతో సంబరాలు జరుపుటకు మానవులు విశేషంగా ప్రకృతికి తోడ్పాటు కావాలని, సప్తరంగుల ప్రకృతి ఇచ్చిన ప్రత్యేక పూలు ఇతర వస్తువులతో కలుషితం లేని రంగులు తయారు చేసుకుని గిరిజనులు సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలు, పెద్దలు, వయో, లింగ భేదం లేకుండా గిరిజనులు పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

# హోలీ రంగుల కేళి

- వృత్తి సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు
- హోలీ పండుగ వేడుకలను ఆస్వాదించిన యువత





నాగర్ కర్నూల్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) హోలీ పండుగ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున నుంచి వివిధ కులవృత్తుల సంఘాలు కుల సంఘాల, గిరిజన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలను చిన్న పెద్ద తారతమ్యభేదం లేకుండా ఒకరినొకరు వివిధ రకాల కలర్లను చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని తాలుకాలలో హోలీ పండుగ వేడుకలను, ప్రత్యేకంగా యువత హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలంలో హిందూ బంధువుల ఆధ్వర్యంలో హోలీ ప్రత్యేకతను చాటుకునే విధంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రతినిధులు, యువత ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అడ్డాకుల. మార్చి 14 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ ఈశ్వరమ్మ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక నాయకుల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందూరు మాజీ ఉపసర్పంచ్ కాటారం శంకర్, జననీల రాకేష్, స్టార్ శ్రీనివాసులు, కృష్ణయ్య, నాగరాజు, శ్రీను, నాగమణి, నీలమ్మ పాల్గొన్నారు.

# గొర్రె పిల్లలు సజీవ దహనం





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు 70 గొర్రె పిల్లలు మంటల్లో సజీవ దహనమైన సంఘటన ఊట్కూర్ మండల శివారులో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలానికి చెందిన కురువ ఐలప్ప,తిప్పన, బలరాం,జన్నప్ప కొండప్పలకు చెందిన 70 కి పైగా గొర్రె పిల్లలను చెట్ల కింద కంచెలో ఉంచి పెద్దవాటిని మేత కోసం కొద్ది దూరంలో గొర్రెల కాపరులు గొర్రెలను కాస్తుండగా, అదే సమయంలో కొద్ది దూరంలో నుండి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ వచ్చి గొర్రె పిల్లలను ఉంచినటువంటి చెట్ల కింద గొర్రె పిల్లల భద్రత కోసం వేసినటువంటి కంచె చుట్టూ ఉన్న పొదలకు మంటలు అంటుకోవడంతో కంచె లో ఉన్న 70కి పైగా గొర్రె పిల్లలు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యాయి. బాధితుల కథనం మేరకు..గొర్రెల కాపరులు కురువ ఐలప్ప,తిప్పన, బలరాం,జన్నప్ప కొండప్ప రోజువారీగా తమ గొర్రె పిల్లలను కంచలో ఉంచి యధావిధిగా గొర్రెలను మేత కోసం కాస్తుండగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అందరు చూస్తుండగానే తమ గొర్రె పిల్లలు మంటల్లో సజీవ దహనం అయ్యాయని ప్రమాదంలో కాలిపోయిన గొర్రెలకు సంబంధించి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### బీసీ పొలిటికల్ జేఏసీ అడ్డాకుల మండల

# కన్వీనరుగా కొత్త శ్రీను ముదిరాజ్ నియామకం



అడ్డాకుల, మార్చి 14 (ప్రజా జ్యోతి)బిసి పొలిటికల్ జెఎసి అడ్డాకుల మండల కన్వీనరుగా కందూర్ గ్రామానికి చెందిన కొత్త శ్రీను ముదిరాజ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డాకుల మండల కేంద్రంలో రాచాల చేతులమీదుగా కొత్త శ్రీను నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్త శ్రీను మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానని అన్నారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకము ఉంచి మండల బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగంధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమావేశాలు అభ్యున్నతికి బాటలు వేయాలి

- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్, మార్చ్ 14ప్రజా జ్యోతి ఉపాధ్యాయ సమావేశాలు అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించే తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇండ్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని డి ఈ ఓ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చేలా సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలలో ఈనెల 15వ తేదీన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలు సూచనలు అందజేయాలని ఉపాధ్యాయులను కోరారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా, పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ఒంటిపూట బడుల నిర్వహణలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలకు పాటించి అందించాలని మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి తనఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

## నేటి నుండి
# ఒంటి పూట బడులు ప్రారంభం

- బడుల టైమింగ్స్‌లో మార్పు - తాజా ఉత్తర్వులు







నర్వ మార్చి 14 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ లో వేసవి తీవ్రత పెరుగుతోంది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒంటి పూట బడుల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టైమింగ్స్ వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట బడులు కొన సాగనున్నాయి. ఆ తరువాత జూన్ 12 వరకు వేసవి సెలవులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం ఒంటిపూట బడుల సమయాలు వేరుగా ఉన్నాయి.

**ఒంటి పూట బడులు..**

రాష్ట్ర లో పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించారు. ఈ నెల 15వ తేదీ నుంచి రెండు రాష్ట్రం లో అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు. దీంతో,వేసవి సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలు ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని విద్యాశాఖ పేర్కొంది. నేటితో పదో తరగతి విద్యార్థులకు మాత్రం ప్రీ ఫైనల్ ఎక్సమ్స్ పూర్తవుతాయి.

**టైమింగ్స్ ఇలా..**

ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. తెలంగాణ లో ఉదయం 8:00 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న బడుల్లో మధ్నాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించేలా విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

**వేసవి సెలవులతో..**

రంజాన్ మాసం కావటంతో ఉర్దూ మీడియం పాఠశాలలకు హాస్టళ్లకు ఇప్పటికే ఒంటి పూట బడులు అమల్లోకి వచ్చాయి. ఇక, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగ న్నాయి. ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావర ణ శాఖ కూడా హెచ్చరిస్తోంది. ఎండల తీవ్రతను గుర్తించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అవస రమైన నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే విద్యా శాఖ కు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులుగా ఖరారు చేసారు. రాష్ట్రం లో తిరిగి జూన్ 12వ తేదీ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.

**21 నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు..**

ఇదేనెల 21నుంచిపదో తరగతి పబ్లిక్ పరీక్షలుండటంతో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు ఆన్లైన్లో ఉంచడం జరిగింది. పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం శుక్రవారం నుండి ప్రారంభం అవుతాయి. కాబట్టి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రభుత్వము 19 వ తారీఖు వరకు పూర్తి చేయనుంది.

# సమకాలీన పరిజ్ఞానం అవసరం

- సామాజిక నాయకురాలు పీవీపీ అంజలి కుమారి



జడ్చర్ల : మార్చి 14 (ప్రజా జ్యోతి) ప్రవేశ పరీక్షలల్లో రాణించాలంటే సమయపాలన ఎంతో ముఖ్యమనీ సీనియర్ సూపరింటెండెంట్, రాష్ట్ర సి ఎస్ సి కోర్టు హైదరాబాద్, సామాజిక నాయకురాలు పీవీపీ అంజలి కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యం, సాదించాలన్న తపన, భిన్నమైన ఆలోచనలు ఉంటే అనుకున్నది అనుకున్నట్లు సాధించవచ్చున్నారు. ముందు చదువు గొప్పతనం ఏమిటో గుర్తించుకో వారన్నారు. ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో పాటు బాషా నైపుణ్యాలు, బావ వక్తీ కరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. హైదరాబాద్ ఎస్ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ వేమూరి రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావం, పట్టుదలతో కృషి చేస్తే ఏరంగంలోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు. లక్ష్యం లేకుండా గమ్యం చేరుకోలేమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని దిన్ని సాదించెందుకు ప్రత్యేక ప్రణాళికతో చదవాలన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ ఉన్న, క్రమశిక్షణతో సాధన చేస్తేనే ఇశించిన ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మన సేవా సమితి అధ్యక్షులు వేణుగోపాల్, తభస్మ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ చెన్న కేశవ స్వామి కళ్యాణం..




**దామెర, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి చంద్రగిరి గుట్టపై శ్రీ చెన్న కేశవ స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వెంకట జోగా చార్యులు, నరసింహ చార్యులు, మురళి ఆచార్యులు వేద పండితుల మంత్రో చ్చారణ మధ్య స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం గుట్టపై పెద్ద గుండం కోనేరు చుట్టూ పల్లకిలో చెన్నకేశవ స్వామి వారితో పాటు ప్రదక్షిణ చేశారు. స్వామి వారికి అభిషేకాలు విశేష సహస్రనామాలు పంచామృతలతో అభిషేకం నిర్వహించి.. పసుపు కుంకుమ సమర్పించారు. స్వామి వారి కళ్యాణానికి జంగిలి చందర్, సురేష్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి మంగళ సూత్రాలు మట్టల సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ డైరెక్టర్ రాజు, గట్ల గోపాల్ రెడ్డి, గోల్కొండ శ్రవణ్, గట్ల కేశవరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం వీక్షించారు.

## రంగుల హోలీ..ఆనందాల కేళి..!

• సంగెం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా హోలీ వేడుకలు




**సంగెం,మార్చి14(ప్రజాజ్యోతి) :** మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. హోలీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచెత్తారు.యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు.యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.విద్యార్థులు రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు.తెల్లవారుజాము నుంచే గ్రామాలలోని వీధుల్లో యువత భారీగా బయటకు వచ్చి హోలీ సంబరాలు చేసుకున్నారు.గురువారం రాత్రి కాముని దహన కార్యక్రమంలో గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఏదైమైనా మండలంలో హోలీ వేడుకలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకున్నారు

## ఊరేగింపుగా తీసుకువచ్చిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం



**వాజేడు, మర్చి 14, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఈనెల 17న జరిగే శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కొరకు డప్పు వాయిద్యాలతో దేవారల నృత్యాలతో ఊరేగింపుగా



గుడి యాజమాన్యం, భక్తుల ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పసుపు, కుంకుమ, నీళ్లతో అభిషేకం చేసి గ్రామ శివారు నుండి ఊరేగింపుగా సంతపాకల వద్ద గల నూతన అమ్మవారి మందిరం వద్దకు విగ్రహ దివ్య ప్రతిష్ట కొరకు తీసుకువచ్చారు. ఈనెల 15, 16వ తేదీలలో అమ్మవారి విగ్రహానికి గణపతి పూజలు, హోమాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14 :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామివారిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 13 సంవ త్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

హోలీ పండుగ పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## పంతిణీ బ్రిడ్జి వాగు సమస్యపై అధికారుల నిర్లక్ష్యం

చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్తున్న రెవెన్యూ,ఇరిగేషన్, కూడా, అధికారులు




**ఐనవోలు మార్చి 14 (ప్రజా జ్యోతి):** చుట్టపు చుపుగా వచ్చి చూసి వెళ్తున్న అధికారులు. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామం మీదికి వరద తాకిడి. రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పట్టించుకోవాలి అని అంటారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు కూడా, వాళ్ళు చూసుకోవాలి అని అంటారు.

సంవత్సరాలు గడిచిన పంతిణీ డ్యామ్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉన్నది. రాజకీయ ఒత్తిళ్లకు అధికార యంత్రాంగం. నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నదా? భూ పెత్తందారుల చేష్టలతో మామూలు పేద బడుగు బలహీన ప్రజలు నలిగిపోవాల్సిందేనా? ఇంకెన్నాళ్లు ఈ రాక్షస రాజ్యం, పంతిని గ్రామ ప్రజలు చేసిన పాపం ఏంటి. పంతిణీ డ్యామ్ వాగు వరద నుండి కాపాడే నాయకులే లేరా? ప్రభుత్వానికి గ్రామ ప్రజల విన్నపం. హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామం ఖమ్మం హైవే పంతిణీ బ్రిడ్జి వాగు సమీపంలో వర్షం పడితే చాలు పైన ఉన్న గ్రామాల చెరువులు పున్నేల్, పేరుమాండ్ల గూడెం వివిధ గ్రామాల చెరువులు మత్తడి పోసి ఖమ్మం రహదారిపై వరద పొంగిపొర్లడంతో నాళా చిన్నగా ఉండడం వలన, వరద నీరు గ్రామం అంచు ఊరు నుండి ఇండ్ల లోపటికి వరద తాకిడి వస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వచ్చి చూసి వెళ్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం పంతిని డ్యామ్ వాగుపై దృష్టి సారించి వాగుకు ఇరువైపులా ఉన్న రైతులతో మాట్లాడి వరద కాలువను మరమ్మ తులు చేసి గ్రామ ప్రజలను వరద తాకిడి నుండి కాపాడాలని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం





**వెంకటాపురం,మార్చి 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శతవసంతాల చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం హోలీ పర్వదినం నాడు శ్రీపద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరపడం ఆనవాయితీ.అదే ఆనవాయితీ ప్రకారం కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి,స్నేహలత దంపతులు శ్రీవారిని దర్శించుకుని స్వామి వారిపై ఉన్న భక్తితో పట్టు వస్త్రాలు,చందన సుగంధ హారాలు సమర్పించారు.వారి వెంట ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ,పురోహితులు అజయ్ వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు.వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి వెంకటాపురం, వాజేడు, చర్ల, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు పొరుగు రాష్ట్రమైన చత్తీస్గడ్ నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి నేత్రపర్వంగా స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. దేవాదాయ శాఖ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళతోపాటు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు.ప్రధాన వీధులన్నీ రకరకాల బొమ్మల దుకాణాలతో ఆకర్షించాయి.ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్షణ బాబు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మండల నాయకులు భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.ముత్యాలమ్మ తల్లి ఆటో యూనియన్ సభ్యులు అంబేద్కర్ సెంటర్లో ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా భక్తులకు అన్నసంతార్పణ చేశారు.

## రూ. 95 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



• గ్రామాలభివృద్ధేలక్ష్యంగాప్రజాప్రభుత్వం పనిచేస్తోంది • అభివృద్దిసంక్షేమ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధిదారునికి అందేలా చూస్తా



**టేకుమట్ల మార్చి 14 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో సుమారురూ 95లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా సుబ్బక్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టేకుమట్ల, పంగిడిపల్లి, పెద్దంపల్లి,వెలిశాల, గరిమిళ్లపల్లిగ్రామాలల్లో ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే మారుమూలగ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధిచెందాయన్నారు.ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగాముందుకెళ్తున్నామని,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ప్రజలభాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనేమహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్నికల్పించిందని తెలిపారు.ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు.సదరు గుత్తేదారులునాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండలపార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కత్తి సంపత్, కృష్ణారెడ్డి,రవీందర్,బండ శ్రీకాంత్,శాస్త్రాల కిరణ్,మాదం కొమురయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, సంపత్,రాజేందర్,స్వామిరావు,గట్టయ్య, పెరుమండ్ల క్రాంతి గౌడ్, బొల్లపెల్లి శ్రీకాంత్, రాచమల్ల సంపత్,తదితరులు పాలుగోన్నారు.

## హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సంబరాల్లో పాల్గొన్న పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు

**వరంగల్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టిజిఓ, టిఎన్జిఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. తాను మొదటి సారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హోలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్ని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్ని అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జిఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు





**భీమదేవరపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి :** చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా ప్రజలు హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. శుక్రవారం కొత్తకొండ, ముల్కనూర్, తదితర మండల పరిధి లోని గ్రామాలలోని చతుర్దశి కామ దానం నిర్వహించి. రంగురంగులతోని పర్యావరణానికి హానికాకుండా చిన్నారులు పెద్దలు కులమతాలకు అతీతంగా హోలి పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనదిగా వస్తున్న కాముని పండుగ యోధుల దహన నిర్వహించి యువకులు ఉల్లాసంతో పండుగ వాతావరణన్ని ఆనందంగా నిర్వహించుకున్నారు. కొత్తకొండలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ముల్కనూర్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఎస్సై లు సాయి బాబు, దివ్య, హోలీ వేడుకల లో పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, యాటపోలు శ్రీనివాస్, గాజుల సతీష్, అనంతుల సత్యనారాయణ, కోక్కర కొండ రాజు, కంచరి వెంకటేశ్వర్లు, గుంటి సతీష్, రాజమౌళి, దూడల కనకయ్య ,డాక్టర్ రాజు, మారెడ్డి తిరుపతిరెడ్డి, రావుల కిరణ్, వై రవి, కంకల సదానందం, సురేష్, అనంతుల రాజు, మాడిశెట్టి కుమారస్వామి, అంచూరి సదానందం, మొగిలిపాలెం రాంబాబు, ఎర్రోజు వినయ్, కోతి రవీందర్ ,సింగం సమ్మయ్య, సదానందం, తదితరులు పాల్గొని హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

16

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి.

**రాయపర్తి, మార్చి 14 ,ప్రజా జ్యోతి :** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మత్స్యకారుడు బాధ వెంకన్న గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వలలో చిక్కుకొని మరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బాసాని కైలాసం, కనక లక్ష్మి, రమాదేవి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు కూడా ప్రజలకు అందిస్తే మేలు జరుగుతుందని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి మెంబర్ చంద్రప్రకాష్ ను అభినందించారు. అదేవిధంగా పద్మశాలి మండల అధ్యక్షులు గా ఎన్నికైన సామల మధుసూదన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం కొప్పుల గ్రామంలోని పెద్దమ్మ తల్లిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న బల్దియా కమిషనర్

• అధికారులు సిబ్బందితో కలిసి హోలీ వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 14 (ప్రజాజ్యోతి):** హోలీ పండుగను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కుటుంబ సభ్యులు, అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది కమిషనర్ కు హోలీ పర్వదినంను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈఈ లు రవి కుమార్, శ్రీనివాస్, డిఈ లు రంగారావు, కృష్ణ మూర్తి, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మండలం రోజుల దిక్షలాగా గోటి అక్షింతల కార్యక్రమం




**గణపురం ప్రజాజ్యోతి మర్చి14 :** గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో గోటి అక్షంతల శోభయాత్రఉదయం 08 గంటలకు ప్రారంభం కానుంది ఈ మహా కార్యక్రమంలో భాగస్వాములుగా జయశంకర్ భూపాలపల్లి సమ్మక్క సారాలమ్మ ములుగు రెండు జిల్లాల సేవకులు దాదాపు రెండు వందల మందితో గోటి ఆక్సింతల యజ్ఞం పూర్తి చేసినందుకు వారందరికీ పేరుపేరునా ప్రేమ పూర్వక అభినందనలు తెలుపుతూ వారికి ఆ భద్రాచల సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఈ రెండు జిల్లాల ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యా లతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజు తెలపడం జరిగింది. ఈ శోభాయాత్రలో ప్రజలు పాలకులు అధికారులు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనగలరని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఇదే మా పిలుపుగా అందరిని ఆహ్వానిస్తుంది..

## చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోలీ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): చెడుపే మంచి సాధించిన విజయానికి చిహ్నంగానే హోలీ పండుగను దేశవ్యాప్తంగా ఆనవాయితీగా జరుపుకుంటున్నారని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు హోలీ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సహజ సిద్ధమైన రంగులు చల్లుకొని డీజే లతో ఆడి పాడి సంతోష్



చేశారు.మానవత విలువలను కాపాడుకునే విధంగా ఒక్కరికి నొకరు గౌరవించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణం లో ప్రతి ఒక్కరూ హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు.అనంతరం ఒక్కరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి.104 ఏ జిల్లా సెక్రెటరీ బిక్కుమల్ల కృష్ణ,జిల్లా ట్రెజరర్ వెంపటి శబరినాథ్,ఆర్సీలు గుమ్మడవెల్లి శ్యాంసుందర్,మిర్యాల సుధాకర్,ఆర్ఎస్ యామ సంతోష్,ఐపిసి పబ్బతి వేణు,రాచకొండ శీను,గుండా శ్రీధర్,పివి లక్ష్మీనారాయణ,మిర్యాల వెంకటేశ్వర్లు,తల్లడ సోమయ్య,డిఐలు వంగవీటి రమేష్,మిట్టపల్లి రమేష్,చల్లా లక్ష్మయ్య, డిపిఓ జూలకంటి నాగరాజు, ఆర్.సి.తోణుకునూరు సంతోష్,మంచాల శ్రీనివాస్,బజ్జు రి శ్రీనివాస్,గుమ్మడవేల్లి కృష్ణ,సతీష్,ఓరుగంటి రామ్మూర్తి,ఉప్పల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులతో కలిసి ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హోలీ పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలనీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి పదేళ్లలో బి ఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని రెండు లక్షల రుణమాఫీని చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందనీఅన్నారు.హోలీ రంగుల మాదిరి రైతుల జీవితాల్లో నూతన వెలుగులు ప్రసరించాలన్నారు.సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి శాసనసభలో దళిత స్పీకర్ నుఏక వచనంతో పిలవడం దుర్మార్గమన్నారు.వెంటనే జగదీశ్ రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,మాజీ కౌన్సిలర్లు షఫీ వుల్లా,వెలుగు వెంకన్న,జ్యోతి కరుణాకర్,వల్దాసు దేవేందర్,నాయకులు పిల్లల రమేష్ నాయుడు,ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగుల కేళీలో యువత ..

### ఆనందాల మధ్య హోలీ సంబరాలు

నిడమనూరు,మార్చి14(ప్రజాజ్యోతి): రంగుల కేళీ యువత ఆనందాల మధ్య సంబురంగా జరుపుకునే పండుగ చిన్న, పెద్ద,కులం, మతం, అనే తారతమ్యం లేకుండా అందరు కలిసి జరుపుకునే రంగుల హోలీ సంబరాల్లో భాగంగా శుక్రవారం నిడమనూరు మండలంలో ఎర్రబెల్లి,రాజన్నగూడెం,నారమ్మగూడెం, పార్వతీపురం, వెనిగండ్ల,రేగులగడ్డ,వేంపాడు, ఊట్కూరు, నందికొండవారిగూడెం, మార్లగడ్డ క్యాంపు, మారుపాక, సూరేపల్లి, లక్ష్మీ పురుమంవెంకటాపురం గ్రామాలల్లో యువకులు రంగులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు







జరుపుకున్నారు. ఇదేవిధంగా మండలంలోని కస్తూర్భగాంధీ బాలిక విద్యాలయంతో పాటు వివిధ గ్రామాలల్లో విద్యార్థిని, విద్యార్థులు మండలంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నిడమనూరు మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, రాజన్నగూడెం మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీవెంకటే రెడ్డిలు మాట్లాడుతు సహజ సిద్దమైన రంగుల శరీరానికి ఔషధంగా పని చేస్తాయని పూర్వీకుల అభిప్రాయం కుంకుమ, పసుపు, మోదుగు పూల రంగులతో తయారు చేసిన రంగుల హోలీ ఆడేవారు.కాలక్రమేణ తయారు చేసిన రంగుల వాడకం కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు సాయిబాబా యూత్ తుకారాం, గౌరు సాయి, సంతుల్ సామంతులు తుకారం, సంజయ్, సోమారపు శ్రీను, రఫీ, నితిన్, వీరేశం, ఎర్రబెల్లి యూత్ సభ్యులు కే. మధుకర్ రెడ్డి, పగ్గిళ్ళ శివ, నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు, రవి, శివతరుణ్ , లక్ష్మీనారాయణారెడ్డి,విద్యార్థిని ,విద్యార్థులు,చిన్నారులు, వివిధ గ్రామాల యువకులు ,తదితరులు, పాల్గోన్నారు

## లయన్స్ స్ఫూర్తి క్లబ్,బ్యూటీ పార్లర్,టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలి

### 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): ప్రేమ,ఆప్యాయత,సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హోలీ.అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ మూన్ స్కూల్ నందు లయన్స్ స్ఫూర్తి క్లబ్,బ్యూటీ



పార్లర్,టైలర్స్ అసోసియేషన్,మహిళ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన హోలీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.హోలీ పండుగ



సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరికీ జీవితాల్లో కష్టాలన్నీ తొలగి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు



ముందుంటున్నారని అన్నారు.హోలీ వేడుకల్లో మహిళలు అందరితో కలిసి పాల్గొని నూతన ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో తన్నీరు ప్రమీల,వర్దేల్లి పద్మలీల,సంఘమిత్ర,చామకూరి పద్మ,మాజీ సర్పంచ్ వాంకుడోతు పద్మ,రోజా,వాసా ఉమరాణి,తోట కవిత,ఇంద్ర,జ్యోతి,అంజలి, మాధవి, విజయలక్ష్మి, సైదమ్మ, సువర్ణ లక్ష్మి,మంజుల,హేమ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభను జయప్రదం చేయాలి

### రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, మార్చి 14, (ప్రజా జ్యోతి) తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన ఈనెల 16న జరిగే కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని తెలంగాణ



రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కోరారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కృతజ్ఞత సభకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, ఈ నియోజకవర్గంలో శాసనసభ్యులు మందుల సామెల్ ఎన్నికైన నాటినుండి 1300 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే ఇట్టి సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,నాగారం మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య, మద్దిరాల అధ్యక్షుడు అవిలమల్ల యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము జోహార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్,జిల్లా నాయకులు దాసరి శ్రీను,కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, బొడ్డు వెంకట్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

కోదాడ టౌన్, మార్చి 14 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ కేంద్రంలో 21 వ వార్డులో బి సి బాయ్స్ హాస్టల్ ఏరియా లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చిన్నారులు, పెద్దల తోటి హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయిఅనంతరం హోలీ పండుగ రంగురంగుల కొత్త ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నింపాలని, స్వీట్స్ పంపిణి చేసారుఈ



సందర్భంగా రిటైర్మెంట్ ఏఎస్ఐ తాళ్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకుంటున్న అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను సమున్నతంగా నిలబెడుతున్న పండుగ హోలీ అన్నారు. ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పోలిశెట్టి సైదులు,తన్నీరు నరేష్, తడికెపల్లి రమేష్, వెంకటేశ్వర్లు,జానీ పాషా,తిప్పిరిశెట్టి ఉపేందర్, రఫీ, గోనెల రవి,గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లి గుట్ట తండాలో ఉల్లాసంగా హోలీ సంబరాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బంజారా హ్యాండ్ వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ దేవోజి

దేవరకొండ, మార్చి 14 (ప్రజా జ్యోతి) దేవరకొండ మండలం బొల్లిగుట్ట తండాలో గిరిజనులు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు తండావాసులు ప్రత్యేకంగా



నిర్వహించుకునే ఈ హోలీ పండుగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా,ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ జీవితాల్లో కొత్త వెలుగులు నిండలని, ఒకరికొకరు రంగులు పూసుకుంటూ తమ జీవితాల్లోకి కొత్తదనాన్ని ఆస్వాదించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన బంజారా హ్యాండ్ వర్కింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రత్నవత్ దేవోజి పాల్గొని రెట్టింపు ఉత్సాహాన్ని తండావాసులకి కలిగించారు అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన తండాలు ఇంకా అభివృద్ధి చెందాలని పేద గిరిజనుల కోసమే బంజారా హ్యాండ్ వర్కింగ్ సంస్థ ద్వారా వందల మందికి ఉపాధి



కల్పించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నానని అని వారు తెలిపారు ఈ అవకాశాన్ని అందరి వినియోగించుకొని స్వయం శక్తితో ఎదగాలని వారు ఆకాంక్షించారు అనంతరం అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా హ్యాండ్ వర్కింగ్ సభ్యులు శారదా,హనుమంతు, శంకర్,శిరీష,శివ, శ్రీరామ్ కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ సరదాలలో చిన్నారుల రంగుల కేళి..

ఆత్మకూర్ ఎం మార్చ్ 14(ప్రజా జ్యోతి) సంవత్సరానికి ఒకేసారి వచ్చే హోలీ పండుగ వచ్చిందంటే చాలు చిన్నారుల



పెద్దల ఆనందోత్సవానికి ఇక అంతే సంగతి శుక్రవారం రోజున హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.వయస్సు తో సంబంధం లేకుండా అందరూ కలిసి ఒకరి పై ఒకరు కలర్స్ చల్లుకుంటూ,వాటర్ పోసుకుంటూ సంతోషంగా హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా చిన్నారులు పెద్దలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు ఎన్వీటి

దేవరకొండ, మార్చి 14 (ప్రజా జ్యోతి ) దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు హోలీ వేడుకలను ఎన్విటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్నారులు



మహిళలు అసోసియేషన్ సభ్యులు రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ హోలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని, కులమతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా చేసుకునే గొప్ప పండుగని, ఈ పండుగ వసంత రుతుకి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుందని, పూర్వం హిరణ్య కశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు అతడు తన కుమారుడైన ప్రహ్లాదుడిని విష్ణువుని పూజించకుండా అడ్డుకోవాలని




చూశాడు. చెల్లెలు హోలికకు అగ్ని కూడా ఏమి చేయలేని వరం ఉంది. దాంతో హిరణ్యకశిపుడు హోలికను ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకొని మంటల్లో కూర్చోమని చెప్పాడు కానీ వీధి వక్రరించింది.హోలిక మంటల్లో కాలిపోయింది. ప్రహ్లాదుడిని విష్ణువు కాపాడాడు ఈ సంఘటనే చెడుపై మంచి గెలిచినందుకు గుర్తుగా హోలీ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి అన్నారు అనంతరం దేవరకొండ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా హెులీ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సహజ రంగులతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గ్రీన్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సహజ,ఆర్గానిక్ రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవడం మన ఆరోగ్యానికి,పర్యావరణానికి కూడా మంచిదని



అన్నారు.చర్మానికి హానికరమైనటువంటి రంగులతో హోలీ జరుపుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలతో పాటు నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహజరంగులతో హోలీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సహజ రంగుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ట్రస్ట్ సభ్యులు హోలీ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు గ్రీన్ ట్రస్ట్ సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి: డాక్టర్ రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాల వద్ద ప్రముఖ న్యాయవాది ఊర గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలో పాల్గొని మాట్లాడారు.అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా ఉండాలనే సందేశాన్ని ఇచ్చే పండుగ హోలీ అని అన్నారు.హోలీ రంగుల శోభ ప్రజలందరి





జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం రంగుల పండుగ అని అన్నారు.మళ్లీ వచ్చే సంవత్సరం ఇదే విధంగా పోరి పండుగను ఆనందస్థులతో న్యాయవాది ఊర గాయత్రి మాట్లాడుతూ రంగుల హోలీ లాగా ప్రజల జీవితాలు ఆనందమయంగా పురాతన కాలం నుండి ఈ హోలీ వేడుకలు నిర్వహిస్తున్నారని,మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు,పెద్దలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పల రమేష్,పుట్ట వెంకన్న,ఉప్పల భాగ్యరేఖ,గాయం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కామారెడ్డికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రాక

- ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావలి
- రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట్ రాములు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14.** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా మున్సిపల్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మన వాటా కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి సోమవారం రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామి వస్తున్నందున జిల్లాలోని ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తుగా కామారెడ్డికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకటరములు ఒక ప్రకటనలో కోరారు. మన వాటా కోసం మనమెంత మనకంత వాటా ఇవ్వాలని ప్రభుత్వ నీ డిమాండ్ చేస్తూన్న రిలే నిరాహార దీక్ష ప్రతి జిల్లాలో జరుగుతున్నది కాబట్టి మన జిల్లాలో కూడా జరపవలసినది మనపై బాధ్యత ఉన్నదని అందరు గ్రహించి సోమవారం కామారెడ్డికి భారీ ఎత్తున తరలిరావాలని ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

## సన్ రైజ్ స్కూల్‌లో ఘనంగా యనువెల్ డే సెలబ్రేషన్స్!





**(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 15 బీర్కూర్.** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో 2022లో స్థాపించిన సన్రైజ్ స్కూల్ యాజమాన్యం. మూడవ వార్షికోత్సవం సందర్భంగా యానివెల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆటపాటలు, అందర్నీ అలరించాయి. విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో క్వాలిఫై టీచర్స్ తో విద్యార్థులకు విద్యను బోధిస్తూ, ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడుతూ విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా సన్ రైజ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ, మా విద్యార్థులు అన్ని విభాగాల్లో టాపర్ గా నిలుస్తూ వ్యాసరచనలో గాని ,ఆటపాటల్లో గాని ఫిజికల్గా ఉన్నార న్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ వెంకన్న, పిల్లల ప్రతిభను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఇంత తక్కువ టైంలో ప్రస్తుతం ఉన్న కాంపిటేషన్లో అన్ని ఇన్స్యూషన్లకు తట్టుకొని విద్య అందించడం, ఆషా మాసి కాదని ఆయన కొనియాడారు. యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్, పేరెంట్స్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారన్నారు.

## హెూలీ సందడిలో రాజంపేట





**రాజంపేట మార్చి 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం హెూలీ పండుగను యువతీ యువకులు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగులు చల్లుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ హెూలీ సంబురాల్లో మునిగిపోయారు. ప్రతి వీధి, గల్లీ హెూలీ రంగుల్లో మెరిసిపోయింది. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. హెూలీ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## సస్పెన్షన్ విధించినందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14.** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. దిష్టి బొమ్మ దహన కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వారి మాయమాటలను ఎండగడుతూ మాట్లాడినందుకు జగదీశ్వర్ రెడ్డి పై విదించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ లోని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు కాంగ్రెస్ పార్టీని వారి ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించడం జరిగింది. దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిప్పిరి అంజనేయులు, జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, కుంబాల రవి యాదవ్, బల్వంత్ రావు, మల్లేష్ యాదవ్, చెలిమెల భాను ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్లో హెూలీ పండుగ సంబరాలు!



**(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 15 బీర్కూర్.** కామారెడ్డి జిల్లా బీర్కూర్ లో హెూలీ పండుగ సంబరాలలో పాలుపంచుకున్న బీర్కూర్ గంగపుత్ర సంఘం సభ్యులు నాయకులు. ఈరోజు హెూలీ పండగ పురస్కరించుకొని బీర్కూర్ గంగపుత్ర సంఘం సభ్యులు పండుగ సందర్భంగా ఆనవాయితీగా గాంధీ చౌక్ లో సుమారు 70 కేజీ ల బరువు గల బండ రాయిని బుజం పై యెత్తు కొని సత్తా చాటుకున్నారు ఈ కార్యక్రమములో గంగపుత్ర యూత్ సీనియర్ నాయకులు నర్రా సాయిలు, చెవుల మైస బోయి ,మిద్దింటి సంతోష్ లింగురం , రవి, పోచయ్య, సంతు, మరియు కుటుంబ గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

## కోర్టును, మున్సిపల్ను తప్పుదోవ పట్టిస్తున్న కొందరు వ్యక్తులు

- నేను కొనుగోలు చేసిన భూమిలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారు - రూపాయి రూపాయి కూడగట్టి భూమిని కొనుగోలు చేశాను
- నన్ను, మున్సిపల్ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు - అధికారులు న్యాయం చేయాలి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో 22 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని నాది అంటూ కొందరు నా స్థలంలోకి వచ్చి నాపై దౌర్జన్యం చేస్తున్నారని 86 సంవత్సరాల వయసు గల వృద్ధుడు, రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పోకల శంకర అనే వ్యక్తి తన ఆవేదనను తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఐదో నెంబర్ వార్డులో తాను 22 సంవత్సరాల క్రితం 200 గజాల స్థలాన్ని అన్ని ఆధారాలతో తేదీ 16 - 8 - 2003లో కొత్త లక్ష్మీనారాయణ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని, కానీ కొందరు గుండాలు భూసేకరణ మోసపూరిత పత్రాలను సృష్టించి న్యాయస్థానానీ, మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి తనకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ స్థలాన్ని 16/8/2003 నా స్థలానికి ఓనర్ గా ఉన్న కొత్త లక్ష్మీనారాయణ వద్ద నం 2255/2003 నుండి ఆస్తిని కొనుగోలు చేసాము, ఈ లక్ష్మీనారాయణ అనే వ్యక్తి అంతకుముందు డి ఎం ఇమానియాల్ వద్ద తేదీ 4 - 6 - 1977లో కొనుగోలు చేశాడని,ఇమానియాల్ మొట్టమొదటగా అసలైన పట్టాధార్ ఖాజా హమీద్ అలీ నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. డీడి 3241/1977 నుండి కొనుగోలు చేసిన విక్రేతల వద్ద నుండి తీసుకున్న ప్రతి లింకు డాక్యుమెంట్లు నా తన వద్ద ఉన్నాయన్నారు. మేము 2014 లో ఇంటిని నిర్మించడానికి అనుమతి సంఖ్య %+1/278/దీూ%/278/2014 ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి మున్సిపల్ అనుమతిని పొందాము. నాకు వృద్ధాప్యం రావడం, ఆర్థిక పరిస్థితుల కారణం, మా పిల్లలు అమెరికాలో ఉండడం కారణంగా ఇంటి నిర్మాణాన్ని నిర్వహించ లేకపోయాము అన్నారు. నేను కారు పార్కింగ్ కోసం పాత కార్ షెడ్ వేసుకోవడం జరిగిందని, అది ఈ మధ్య కాలంలో వర్షం, గాలుల వల్ల పాడైపోయింది. అనుమతి పొందిన తర్వాత మేము ప్లాట్ను శుభ్రం చేసి చుట్టూ గోడలు, కంచెను నిర్మించాము. మేము ఎవరితో ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా మా స్థలంలో మేమున్నామన్నారు. కొందరు వ్యక్తులు కావాలని మాజీ కౌన్సిలర్ తో , ల్యాండ్ మాఫియా తో కలిసి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,1972 నాటి ఓ ఎస్ నెంబర్ 727లోని 2003 యొక్క ఈపి నంబర్ 2 ను తప్పుగా ఉపయోగిస్తూ దీనికి పూర్తిగా సంబంధం లేని, మా భూమితో సంబంధం లేదు, మా ప్రాంతంలో అమ్ముడుపోని ఓపెన్ ప్లాట్లు లేవు. ఈ పి 2/2003లో లేదా మా భూమిపై అసలు పట్టాధారు విక్రయించిన, మా భూమి మినహా చుట్టుపక్కల ఉన్న అన్ని గృహాలకు సంబంధించిన వారితో మాకు ఏవైనా చట్టపరమైన వివాదాలకు సంబంధించి మాకు ఎక్కడా ఆందోళన లేదన్నారు. రషిద్ అలీ, మిస్టర్ సకినాలా అనే వ్యక్తులు మాజీ కౌన్సిలర్ తో కలిసి మా సేల్ డీడ్ నంబర్ 2255/2003 గురించి వాస్తవాన్ని దాచిపెట్టి, కోర్ట్, ఆర్డిఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను తప్పుదారి పట్టించారన్నారు. చట్టవిరుద్ధంగా రషీద్ అలీ, సకినాల తన భూమిని రిజిస్టర్ చేసారన్నారు. దీనిపై కామారెడ్డి కోర్టులో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కామారెడ్డి సిసి నెం 518/2022 సిఆర్ఎల్ ఎంపి నెం 431/2022 ఐపిసి 109,193, 420,448, 427 464 ఆర్/డబ్ల్యు ఐపిసి ద్వారా క్రిమినల్ కేసు నమోదు చేశారన్నారు. భూమి మోసం, దోపిడి కింద మిస్టర్ రషద్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎ 4 ముద్దాయిగా ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి వో లు తమకు న్యాయం చేయాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పోకల శంకర్ అధికారులను కోరుతున్నాను అన్నారు. అధికార పార్టీ అండతో నకిలీ పత్రాల సృష్టించారు. అప్పుడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అధికారాన్ని ఉపయోగించుకొని మున్సపల్ అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు ఇపీ కాగితాలు సృష్టించుకుని 200 గజాల ప్లాటు ఉంటే 220 గజాల ప్లాటు అని ప్లాట్ కు పర్మిషన్ తీసుకోవడం జరిగిందని, ఆ తర్వాత మున్సిపల్ అధికారులు తాము ఇచ్చినది తప్పుడు పర్మిషన్ అని మునిసిపల్ అధికారులె జనవరి 27,2025 న ప్రోసిడింగ్ నెంబర్ %+1/1283/బ్రా/జఖ%/2024 తో రద్దు చేయడం జరిగిందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంగా కొందరు గుండాలు భూమాఫియాగా ఏర్పడి మాలాంటి వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వారి నుండి తమను ప్రభుత్వమే రక్షించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

## బెల్ట్ షాప్‌లో మద్యం పట్టుకున్న పోలీసులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 14.** గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఇద్దరు వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతురాన్న నమ్మదగిన సమాచారం మేరకు వారి షాపులను రైడ్ చేసి వారి షాపులో అక్రమంగా అమ్మడానికి నిలువ ఉంచిన మద్యం బాటిలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై తెలిపారు. ఈ రెండు షాపుల లో సీజ్ చేసిన మద్యం విలువ సుమారుగా 9000/- రూపాయలు వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు..

## మండల వ్యాప్తంగా అంబరానంటిన హెూలీ సంబరాలు



**నాగిరెడ్డిపెట్, మార్చి14(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హెూలీ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి పలు చోట్ల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు కామదహనం కార్యక్రమం నిర్వహించారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషకరమైన వాతావరణంలో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. చిన్నపిల్లలు రంగు తుపాకీలతో తమ తోటి వారిపై రంగులు నీళ్లను పిచికారి చేస్తూ కేరింతలు చేశారు. నీతులు శ్రేయోభిలాషులు అందరూ బృందంగా తిరుగుతూ హెూలీరంగుల్లో తడిసి ముద్దయ్యారు. గల్లి గల్లి లో రంగులు ఆనంద ఉత్సవంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు, ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు ద్విచక్ర వాహనాలపై వీధుల్లో కేరింతల కొడుతూ ప్రదర్శన చేపట్టారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 14** శుక్రవారం ఉదయం ఆరెపల్లి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని మాచారెడ్డి పీఎస్ కి తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం బండరామేశ్వరపల్లి వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చుక్కాపూర్ కు చెందిన జీడిపల్లి నారాయణ (అలియాస్) రాజిరెడ్డి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా మాచారెడ్డి ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్య తీసుకొనబడును. అదేవిధంగా ఎవరైనా అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలస్తున్నట్టయితే 100 డయల్ కి కాల్ చేసి తెలుపగలరు.

## కామారెడ్డి సమీపంలో ఆటోను ఢీకొన్న లారీ

- ఆటో డ్రైవర్ మృతి ఆటోలోని ఏడుగురికి గాయాలు





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14** ప్రయాణికులతో వెళుతున్న ఆటోను వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొనడంతో ఆటో బోల్తా పడి నా ఘటన కామారెడ్డి జిల్లా టెక్రియల్ పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో త్రీ వీలర్ ఆటో ప్రయాణికులతో కామారెడ్డి వైపు నుంచి నిజామాబాద్ వైపు వెళు తుండగా వెనుక నుంచి వస్తున్న తమిళనాడు కు చెందిన లారీ డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఢీకొనడంతో ఆటో బోల్తా పడినట్లు దేవుని పల్లి ఎస్ఐ రాజు తెలిపారు. ఆటో డ్రైవర్ తో పాటు మరో ఏడుగురు ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్నారు. ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసే లోపే డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో మరో ఏడుగురు ప్రయాణికులు గాయపడినట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ రాజు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు



**రామారెడ్డి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హెూలీ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు ఉత్సాహంగా, ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులు వివిధ సంఘాల సభ్యులు, యువకులు హెూలీ సంబరాలను ఘనంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా డిజె సౌండ్ సిస్టంతో రంగురంగుల కలర్లతో మునిగిపోయారు. ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వివిధ రకాల రంగులను చల్లుకుంటూ ఉత్సాహంగా పండగ వాతావరణాన్ని గడిపారు. స్నేహితుల ఇండ్లకు వెళ్లి వారికి రంగులు పూసి స్నేహాన్ని సౌభ్రాతృత్వాన్నిచాటుకున్నారు. రామారెడ్డి లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు ఆయా సంఘాల కు చెందిన అధ్యక్షులు యువజన సంఘం అధ్యక్షులు యూత్ సంఘం అధ్యక్షులు గ్రామ పౌరులు యువకులు హెూలీ సంబరాలలో పాల్గొన్నారు.





## భాధిత కుటుంబానికి అండగా యూత్ కాంగ్రెస్

రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి
రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొడ్డు భాస్కర్ వయస్సు (30) గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా యూత్



కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు సిందం శశికాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బొడ్డు భాస్కర్ ఇంత చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. భాదిత కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు సినియర్ నాయకుడు సత్తుగారి కిష్టారెడ్డి, గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తుడుం ప్రశాంత్, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తుడుం ఇంద్రకరణ్, కొంగరి శ్రీనివాస్,మాసనపల్లి యాదగిరి,ప్రభాకర్ తదితరులున్నారు.

## చాలా బాధాకరం



తొగుట మార్చ్ 14( ప్రజా జ్యోతి): మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బెజ్జనమైన కిష్టయ్య గ కుమారుడు ప్రశాంత్ (28) రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం.. ఈరోజు సాయంత్రం ద్విచక్ర వాహనం మీద వెంకట్రావుపేట శివారులోని క్యాస భూమానంధం వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవ శాత్తు చెట్టుకు డీ కొట్టాడు.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్ ను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.. చిన్న వయసులోనే ప్రశాంత్ అకాల మరణం చెందడం జీర్ణించుకోలేక పోతున్నాము. ప్రశాంత్ కు భార్య వర్షిణి తో పాటు, కుమార్తె శన్విక కుమారుడు శశాంక్ ఉన్నారు..గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో వారి కుటుంబాన్ని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు.. ప్రశాంత్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## మండలంలోని ఘనంగా హెూలీ సంబరాలు

తొగుట మార్చ్14 (ప్రజా జ్యోతి ):
మండలం కాన్గల్ హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని చిన్న పెద్దలు అందరూ కలిసికట్టుగా రంగులతో కోలాటం ఆడుకుంటూ ఉట్టి కొట్టి మరీ



చాలా సంతోషంగా హెూలీని జరుపుకోవటం జరిగింది. గ్రామంలోని రైతులు పాడిపంటలతో చల్లగా ఉండాలని ఈ సంవత్సరం కూడా కాలం మంచిగా అయ్యి రైతన్న ఆనందంగా ఉండాలని రైతు లేనిదే రాజ్యం లేదు అన్న విషయాన్ని గుర్తించేసుకొని గ్రామ ప్రజలు అందరూ బాగుండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆటపాటలతో గ్రామంలోని యువకులు ఎంతో ఉత్సాహంగా రంగు రంగుల హెూలీ పండుగను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

### ముద్దాయిపేటలో ఘనంగా హెూళీ సంబురాలు

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ప్రజా జ్యోతి మార్చ్ 14
ముద్దాయిపేట గ్రామంలో అంబురాన్నంటిన హెూళీ సంబురాలు. ముద్దాయిపేట గ్రామంలో యువకులు అందరు ఒకేచోట చేరి హెూళి పండుగ సంబురాలు చేసుకున్నారు. గ్రామంలో ఉన్న వీదుల గుండా తిరుగుతూ చిన్నా పెద్ద అంటూ




తేడాలేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా హెూళి పండుగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ మల్లేశం కృష్ణ శ్రీకాంత్ బిక్షపతి నాగరాజు సురేష్ అంజనేయులు రాఘవేందర్ రెడ్డి అరవింద్ క్రిష్ణ సాయి మాణిక్యం చరణ్ అరుణ్ వాజిద్ రాములు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ పండుగ సంబరాలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): హెూలీ పండుగను చిన్నారులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాలను వ్యక్తం చేశారు.కుల మతాలకు అతీతంగా శాంతిని సౌభ్రాతృత్వాన్ని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే పండగ, హెూలీ పండుగ ఈ సందర్భంగా అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట మార్చ్14 (ప్రజా జ్యోతి):
రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని కొడకండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నుండి విడుదల చేస్తున్న నీటిని పరిశీలించడం జరిగింది.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు.. కెసిఆర్ హయాంలో కూడవెల్లి వాగు జీవనది గా మారిందని, నేడు ఎండిపోతుందన్నారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ప్రాజెక్టు లు, ప్రధాన కాలువలు పూర్తి చేసినా, వాటి లోకి నీళ్లు విడువడంలో పూర్తిగా విఫలమైందన్నారు..కెసిఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు లతో పాటు ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సారి అధికారం లోకి వొస్తే పూర్తి చేసే వారమన్నారు. ఎమ్మెల్యే గా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం లోని చిన్న కాలువలు పూర్తి చేసి చెరువు కుంటలు నింపి సస్యశ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయం లో సమీక్ష



సమావేశం లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.. కూడవెల్లి వాగు వట్టిపోతుందని, నీళ్లు ఎక్కువ మోతాదు లో విడిచి నీళ్లు విడిచి ఆదుకోవాలని కోరారు.. గాంధమల కు రెండు మాసాలుగా మల్లన్న సాగర్ నుండి నీటిని నిరంతరాయంగా విడుదల చేస్తున్నారని, కూడవెల్లి కి సైతం ఎక్కువ నీటిని విడుదల చేయాలని కోరారు..

ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు దుబ్బాక నియోజకవర్గం లోని ఉప కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా లేకుండా పోయిందని విమర్శించారు..అసెంబ్లీ లో ప్రశ్నిస్తే ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయనీయమన్నారు. సమావేశం లో నాయకులు బండారు స్వామి గౌడ్, బిక్షపతి, కల్లెపు నరేష్ తదితరులు ఉన్నారు.

## హెూలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్

మెదక్ (ప్రజాజ్యోతి)
హెూలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం హెూలీ పండుగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో



కలెక్టర్ కార్యాలయ అధికారుల సిబ్బందితో కలిసి రంగులు పూసుకుని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు.ప్రజలు హెూలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నాలాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు



జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముక్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో సీసీ రోడ్డు నిర్మాణం

-సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

తోగుట మార్చ్ 14( ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని గుడికందుల గ్రామం లో దుబ్బాక ఎమ్మెల్యే నిధులతో %ఎ%% కాలనీలో 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు అన్నారు. గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్



రావు సహకారంతో బుస్సాపూర్ నుండి గుడికందుల వరకు బీటీ రోడ్డు నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు.గతంలో ఈ రోడ్డు అందుబాటులో లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.దీంతోపాటు గుడికందుల నుండి వరదరాజు పల్లి వెళ్లే బిటి రోడ్డు రెన్యూవల్ కోసం 1.80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.గత ప్రభుత్వంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గుడికందుల గ్రామంలో ఎమైనా పనులు మిగిలి ఉంటే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బైరాగౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ప్రకాష్, లావణ్య, సంతోష, వెంకట్, రాములు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం లో జోరుగా హెూళీ వేడుకలు

కొల్చారం (ప్రజాజ్యోతి ):
హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు మండల కేంద్రం కొల్చారంలో యువత ఉత్సాహంగా సహజ రంగులు



పూసుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కృత్రిమ రంగులతో వాతావరణంలో పర్యావరణ కాలుష్యం కాకుండా హెూలీ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ప్రకృతి సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ డిజే పాటలతో నృత్యాలు చేస్తూ హెూలీ వేడుకలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు ఉదయం నుండే ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆప్యాయత అనురాగాల మధ్య పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగలు ఐక్యతకు చిహ్నమన్నారు. ఈ వేడుకలలో జూలకంటి సంఘమేశ్వర్, రాజగౌడ్, శేఖర్, ముత్యం ప్రవీణ్,మహేశ్వర్ రెడ్డి,నాగేందర్, ఆనంద్, శ్రీనివాస్, చెన్నయ్య,వై కృష్ణ,రాజిరెడ్డి, రాజేందర్ గౌడ్, కుమ్మరి నాగరాజు, శ్రీనివాస్, సంతోష్, హరీష్, రఘు, శ్రీనివాస్, అనిల్, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, నాగరాజు, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శివ కుమార్, ఉపేందర్,సుదర్శన్, వెంకటేష్,



యాదగిరి, అశోక్, శ్రీధర్,రాజు, శ్రీశైలం, యశ్వంత్, స్వామి, శేఖర్, సత్యనారాయణ,సురేష్, నజీర్, శేఖర్,బాలరాజు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో "హెూలీ" వేడుకలు..

-గ్రామాల్లో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 14:
వెల్దుర్తి కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి కామ దహనం గురువారం హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ,





రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. ఆటపాటలతో చిందులు కూడా వేశారు. గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు చల్లుకున్నారు. అలాగే చిన్న,పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుంటూ ఆనందంగా గెంతులు వేశారు. గ్రామంలో జండా కడలి వద్ద యువకులు పెద్దఎత్తు న అలాయ్‌బలాయ్ తీసుకుంటూ రంగులు పూసు కుంటూ ఆనందకేళిని జరుపుకున్నారు. గ్రామంలో రంగుల అమ్మకాలు జోరుగా జరిగాయి.

## కౌడిపల్లి లో ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 14
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎన్ ఎమ్ ఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన






కౌడిపల్లి లో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో నీలం మధు భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నీల%శీ% మధు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ ముదిరాజ్ మాటూరు శాఖయ్య , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేశం రాములు ముదిరాజ్ గాదే రాయగిరి, రామాంజనేయులు, నర్సింలు తాటి ఆంజనేయులు, గుండు వెంకటేష్ ,రామకృష్ణ, పామ్ శేఖర్, నాయిని కృష్ణ గౌడ్ , పొచయ్య , గోవిందుపల్లి రాజు



బిక్షపతి భారీగా తరలివచ్చిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు


## ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ కంకర బీరప్ప ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పని చేస్తున్నారు. అందువల్ల ఎండలు బాగా ఉన్నందున ఉపాధిహామీ కూలీలు ఎలాంటి అవస్థలకు గురికాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఒఆర్ఎస్ ప్యాకెట్స్ ని పంచడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు మా పై అధికారులు మాకు అందించిన వెంటనే కూలీలకు అందిస్తామని వారు అన్నారు.



## అప్పుల ఊబిలోకి డ్వాక్రా సంఘాల మహిళలు!

- వడ్డీ తక్కువ వసూల్ ఎక్కువ
- పర్యవేక్షణ లోపంతో గ్రామాలలో డ్వాక్రా మహిళల దుస్థితి



**తాండూర్ మార్చి 14 ప్రజా జ్యోతి :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడం కోసం తక్కువ వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తూ పలు బ్యాంకుల ద్వారా మహిళ సంఘాలకు ఇందిరా క్రాంతి పథకం మానిటర్ చేస్తూ రుణ సదుపాయం కల్పిస్తుంది. పది మంది సభ్యులతో ఏర్పడిన గ్రూపులకు తక్కువ వడ్డీతో వాయిదాల పద్ధతిన చెల్లించేలాగున సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తుంది. ఈ వ్యవహారాన్ని అంతటినీ మానిటర్ చేయడం కోసం (ఐకెపి) ఇందిరా కాంతి పథకం ద్వారా కమ్యూనిటీ కోఆర్డినేటర్( సీసీ)లను నియమించారు. రుణాలు పొందిన సమయములో గ్రామంలో ఉన్న వి బి కే లు ద్వాక్రా మహిళలకు వచ్చే లోన్ డబ్బుల నుండి స్థానికంగా ఉంటున్న వి బి కే లు సంఘ సభ్యుల ద్వారా ముక్కు పిండి వసూలు చేసే ఆనవాయితీ కొనసాగుతున్నట్లు తెలిసింది. తాజాగా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలోని శ్రీకృష్ణ పొదుపు సంఘం సభ్యులకు తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రూ 20 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ఇందులో సభ్యులుగా ఉన్న పదిమందికి కూడా ఒక్కొక్కరికి రూ 2 లక్షల చొప్పున వ్యక్తిగత ఖాతాలో జమ చేశారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ గ్రామంలో ఇంతవరకు ద్వాక్రా సంఘాల ఖాతాలను రాయడం కోసం వి బి కే గా విధులు నిర్వహించిన వ్యక్తి బ్యాంకు ద్వారా అందిన లోన్ (రుణాన్ని)డబ్బుల పంపకాలు చేసే క్రమంలో ఒక్కొక్కరి ద్వారా వెయ్యి రూపాయల చొప్పున మొత్తం పదివేల రూపాయలు తీసుకోగా మరో రెండు వేల రూపాయలు పుస్తకాలు రాయడం కోసం అంటూ తీసుకున్నట్లు సంఘ సభ్యురాలు వివరించారు. ఇలా గ్రామంలో మొత్తం 50 పొదుపు సంఘాల వరకు ఉన్నట్లు సమాచారం. గత రెండు సంవత్సరాల క్రితం కూడా వినాయక పొదుపు సంఘానికి బ్యాంకు ద్వారా నాలుగు లక్షల లోను వచ్చిన సమయంలో కూడా ఒక్కో సభ్యురాలి ద్వారా రూ 5000 రూపాయలు తీసుకున్నట్లు చెప్పారు. ఇదే విధానం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా జరుగుతున్నట్లు పలు గ్రామాల ద్వాక్రా సంఘాల మహిళలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ద్వాక్రా మహిళా సభ్యులకు తక్కువ వడ్డీకే లోను ఇప్పిస్తామనేది మాటల వరకే తప్ప మరేది లేదని చెప్తున్నారు. ద్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా అదనంగా వసూలు చేసే డబ్బులు లెక్క లేకుండా పోతుందని ద్వాక్రా సంఘాల మహిళలు ఆవేదనకు లోన అవుతున్నారు. ప్రభుత్వాలు మాత్రం ద్వాక్రా సంఘాల మహిళలను లక్ష అధికారులు చేస్తాం అంటూ గత ప్రభుత్వం ద్వాక్రా మహిళల పై ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ద్వాక్రా సంఘాల మహిళలను కోటీశ్వరులని చేస్తామంటూ వేదికల పైన ప్రసంగాలు చేస్తూ గట్టి హామీని కూడ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చారు. ప్రభుత్వాలు చెప్పినట్లు ద్వాక్రాసంఘాల మహిళలు లక్ష అధికారులుగా,కోటేశ్వర్లుగా అవుతారా లేదా ఇలాగే అప్పుల ఊబిలో కురుక్కుపోయి ఇబ్బందులకు గురవుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత రెండు సంవత్సరాల క్రితమే బుక్ కీపర్ ను తొలగించాం.. ఐకెపి ఎపిఎం ఆనంద్ కుమార్ ద్వాక్రా సంఘాల మహిళలు ఎవరు కూడా అదనంగా విబికేలకు డబ్బులు ఇవ్వవద్దని చెప్పారు. కేవలం బుక్కులు రాయడం కోసం ఒక్కో సభ్యురాలు ఏడాదికి 100 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు.

## ఘనంగా హోలీ సంబరాలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- మోమిన్ పేటలో శుక్రవారం హోలీ



**మోమిన్ పేట్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి) :** సంబరాలు ఘనంగా నిర్వహించారు హోలీ పండుగ ముందు రోజు మోమిన్ పెట్ లోని ప్రధాన కుదల్ల వద్ద కాముని దహనం నిర్వహించారు హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు పెద్దలు కలిసి రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎబినేజర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి) :** రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిసరాలో ఎబినేజర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇన్చార్జి మోహన్ మరియు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు. పోలీస్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, రామ్ నారాయణ, సుదర్శన్, నర్సింలు, ప్రసాద్ ,బాలు, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం, గ్రీన్ మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు






**పరిగి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో హోలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం, గ్రీన్ మార్చంట్ అసోసియేషన్ అలాగే ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఉత్సాహంగా వివిధ రకాల రంగులు చల్లుతూ నృత్యాలు చేస్తూ హోలీ జరుపుకున్నారు. పరిగి పట్టణ ప్రజలు ఆడ మగ తేడా లేకుండా తమ వీధులలో రంగులను చల్లుకుంటూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రెటరీ వేణుగోపాల్, కోశాధికారి నాగరాజ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, కోశాధికారి మల్లేశ్ గుప్తా, బిజెపి జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, ఆర్ఎస్ఎస్ సభ్యులు వీరేశం, వెంకట్రాములు, ప్రభాకర్ గుప్తా, వీరేషం, రాజు గుప్తా, మోహన్, వెంకటేష్, విజయ్ కుమార్, రాజు, ప్రదీప్, నర్సింలు.ట, లింగం. ఈశ్వరప్ప, రవికుమార్, ఆంజనేయులు, బాదం శ్రీనివాస్, ఆకారం అశోక్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గు సిగ్గు... సిగ్గు సిగ్గు...

- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడం సిగ్గు, సిగ్గు..
- డివిజన్ అధ్యక్షులు ఎరువ శంకరయ్య పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జగదిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్







**(ప్రజా జ్యోతి) మార్చి 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్‌లో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ గారి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగారు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## బషీరాబాద్ మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, ఎస్ఐ పి శంకర్





**బషీరాబాద్ మార్చి14 ప్రజా జ్యోతి :** హోలీపర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలోనావల్గా, దామర్చేడ్, మైల్వార్, ఎక్మాయి, మంతన్ గౌడ్, అల్లాపూర్, నీళ్ల పల్లి, జీవన్గి గ్రామంలో ఎస్సీ కాలనీలో యువకులు, చిన్నారులు, డప్పులతో ఇంటింటికి తిరుగుతూ డాన్సులు చేసుకుంటూ ఫుల్ జోష్ తో హోలీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. పలు గ్రామాలలో యువకులు ముఖాలకు రంగులు పూసుకొని గల్లి గల్లి తిరుగుతూ కేరింతల కొడుతూ డాన్సులు చేస్తూ, హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున యువకులు హోలీ సంబరాలు జరుపుకున్నారు మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ వారి నివాసం నందు మహిళలు యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డాన్సులు చేస్తూ హ్యాపీగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ చిన్నారితో కలిసి హోలీ సంబరాలు జరుపుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలం పల్లి ఆనందం





**మోమిన్ పేట్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి) :** ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి. నోటికొచ్చినట్లు మాట్లాడి కెసిఆర్ పరువు తీస్తున్నావు. దళితులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలి. నవ తెలంగాణ మోమిన్ పేట్ అసెంబ్లీలో గౌరవ స్పీకర్ గారిని ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని అన్నారు లేని పక్షంలో జగదీశ్వర్ రెడ్డిని బయట తిరగనియం పది సంవత్సరాల మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి కూడా తెలియదా మూర్ఖుడిగా మాట్లాడడం తగదు మర్యాదగా క్షమాపణ చెప్పని ఎడల ఎట్టిపరిస్థితుల్లో బయట తిరగనియ్యమని హెచ్చరించారు.

మర్యాదగా క్షమాపణ చెప్పాలి వారి విర్రా విగుడుతనానికి జనాలు బుద్ధి చెప్పినా తెలివి రాలేదు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారు నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలి అని హెచ్చరించారు.

## వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పరిగి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఈ నెల 13 న పరిగి మండలం రంగంపల్లి వైపు నుండి పరిగి నడుచుకుంటూ వస్తుండగా కాటన్ మిల్లు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెందాడు. ఈ వ్యక్తి కి సంబంధించిన వివరాలు లేవని, మృతదేహం పరిగి ప్రభుత్వ ఆసుపత్రి నందు కలదు ఎవరైనా గుర్తుపట్టిన యెడల పరిగి పోలీస్ వారిని 8712670041ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## కూకట్ పల్లిలో ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కూకట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద అల్పాహారం పంపిణీ చేసిన జనసేన నాయకులు



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ లో కాలనీ వాసులు, శ్రేయోభిలాశుల మధ్య డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత కామదహనం చేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందబంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ కామదహణం లో మనలోని ఈర్ష ద్వేషం అసూర్యను దహిపంపజేసి హోలీ పండుగతో కొత్త ఉత్సహంతో ప్రేమ అనురాగం ఆప్యాయతలమధ్య నూతన ఉత్సహంతో హోలీ పండుగ సహజ సిద్ధమైన రంగులతో జరుకోవలని వారు అన్నారు. కాలనీ వాసుసులు, కుటుంబసభ్యుల మధ్య జెరుకోవడం అందంగా ఉన్నదని వారు అన్నారు.


## హోలీ సంబరాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మార్చ్ 14, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం హోలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకలను రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి.జి.ఆర్.ఎస్.ఏ) అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంచటమే కాకుండా, కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయి అని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగులలో తేడా లేకుండా అందరూ కలిసి ఆనందించడమే హోలీ పండుగ ప్రత్యేకత అని వారు తెలియజేశారు. రంగుల జల్లులో ఉద్యోగులంతా మమేకమయ్యారు.

## హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి..!

- హోలీ సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉమా దేవేందర్ ముదిరాజ్



**నందిగామ, మార్చ్ 14(ప్రజాజ్యోతి):** హోలీ పర్వదినం సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీలో హోలీ సంబరాల్లో కౌన్సిలర్ ఉమా దేవేందర్ ముదిరాజ్ పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హోలీ పండుగ ప్రత్యేకమైనదని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.



## పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు

జగిత్యాల టౌన్, మార్చి14, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు హెూలీ సంబరాలు







జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ బిఎస్ లతా దేవి జిల్లా విద్యాధికారి రాము ని కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధన్వంతరి ఆలయంలో ఘనంగా హెూలీ వేడుకలు

జగిత్యాల, మార్చి 14, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా తోలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్
ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ ముందుగా జగిత్యాల నియోజకవర్గ





ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులతో ఆనందంగా హెూలీ పండగ జరుపుకోవాలని కోరుకుంటూ ఈ హెూలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు విరి వెంట జగిత్యాల్ మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ జాగృతి నాయకురాలు అనురాధ సూర్య ధన్వంతరి దేవాలయం ఫౌండర్ మరియు ప్రధాన కార్యదర్శి వడ్లగడ్డ రాజన్న మరియు దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం చిన్నారులతో జిల్లా కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్ హెూలీ సంబరాలు..

జగిత్యాల టౌన్, మార్చి14, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం చిన్నారులతో





కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత హెూలీ సంబరాలను నిర్వహించుకున్నారు.. ఈ సందర్భంగా చిన్నారులు కలెక్టర్లకు మరియు జిల్లా యంత్రాంగానికి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలపారు తదుపరి పిల్లలకి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి



డాక్టర్ బోనగిరి నరేష్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, బాలసదనం ఉ ద్యోగులు మమత మరియు ఇతర జిల్లా అ ధి, కా ౦ ౦ ల ౦ పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య పోలీసుల హెూలీ వేడుకలు

**రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్న జమ్మికుంట ప్రజలు**
**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీస్ శాఖ**

జమ్మికుంట,మార్చి14( ప్రజాజ్యోతి ):
ఆనందోత్సాహాల మధ్య ప్రజలు అంగరంగ వైభవంగా హెూలీ



పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి పోలీసు సిబ్బంది హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఒకరికొకరు కలర్ పూస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలువుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రతి వీధి వీధి రంగుల మాయంతో ఆనందోత్సాహాల మధ్య విరాజిల్లుతూ కనిపించింది .హెూలీ పండుగ సందర్భంగా పోలీస్ శాఖ వారు 24 గంటల ముందే మద్యం దుకాణాలకు హెచ్చరికలు జారీ చేసి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. హెూలీ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పండుగలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఆనంద ఉత్సవాల మధ్య హెూలీ పండుగ జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగణం చేసుకున్నారు .

## మోట్లపల్లిలో కుక్కల గుంపులు.. బెంబేలెత్తుతున్న ప్రజలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 14
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వచ్చే పోయే ప్రజలపై దాడులు చేయడంతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి పూట దారంట ఇండ్లకు వెళుతుంటే వారిపై దాడులు చేస్తున్నాయి ద్విచక్ర వాహనం ఆటోలలో వచ్చే వారిపై వెంట పడుతున్నాయి దీనితో ఆ ఊరికి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు బర్రెలు ఎద్దులను దూడలను కరుస్తున్నాయి వీటి బారినపడి ప్రజలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా శరీరకంగా నష్టపోతున్నారు కొన్ని పశువులు మృత్యువాత పడుతున్నాయి ఇంత జరుగుతున్నా ప్రజల బాగోగులు చూడాల్సిన అధికారులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహారస్తునారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కలను చంపించి వారి బారి నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు



## ఘనంగా హెూలీ సంబరాలు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 14:
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగను పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హెూలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో





పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్శింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేకొండలో ఘనంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జాతర..

**భక్తులకు మహాఅన్నప్రసాదం ఏర్పాటు..**
**వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు..**

చిగురుమామిడి మార్చి 14(ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని గుట్టపై వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి జాతరను ఆలయ కమిటీ అధ్యక్షుడు దుడ్డేల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శు



క్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వయంభు లక్ష్మీనరసింహస్వామి గుట్టపై గల ఆలయంలో ఉదయం నుండి ప్రధాన అర్చకులు వెంకటేశ్వర్లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ గౌరవ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ జాతరలో స్వామివారిని దర్శించుకునేందుకు చిగురుమామిడి,బొమ్మనపల్లి, మొగిలిపాలెం,ఏక్లాస్పూ ర్ తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు



సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నారు.పెద్ద ఎత్తున జరిగిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్వామి వారి భక్తులు సహకరిస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, తోచిన సహాయం చేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆలయ చైర్మన్ దుడ్డేల లక్ష్మీనారాయణ కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ,కోశాధికారి అరిగేలా రమేశ్,కార్యదర్శి సతీష్,కార్యవర్గ సభ్యులు మామిడి అంజయ్య,కొండయ్య, రాజు,సంజీవ్, సంపత్,తాటికొండ సందీప్ రెడ్డి,వేణు,అంజయ్య, అనిల్ రెడ్డి, శంకర్,సదానందం, రవీందర్,భక్తులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

చొప్పదండి, మార్చి 14(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన పూసాల రోహిత్ (17) అకాల మరణంతో కుటుంబాన్ని బిజెపి జిల్లా



నాయకులు దొంతి సారపు సంపత్ శుక్రవారం పరామర్శించారు. అంది వచ్చిన కొడుకు అకాల మరణంతో గుండెలవిసేలా రోదిస్తున్న తల్లి రజితను ఓదార్చారు. 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక కుమారుడిలా కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.



## చొప్పదండి మండలంలో హెూలీ సంబరాలు

చొప్పదండి, మార్చి 14 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలంలో హెూలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సంబరాల్లో పిల్లలు ,యువకులు, మహిళలు పాలుపంచుకున్నారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రేమానురాగాలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగులతోపాటు కొందరు యువకులు తమ మిత్రులపై కోడిగుడ్లతో కొట్టి వేడుకలు జరుపుకున్నారు. చొప్పదండి పట్టణంలో 12 గంటల వరకు యువకులు పిల్లలు ఉత్సాహంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. కొందరు మహిళలు, కార్మికులు హెూలీ సందర్భంగా పాటలు పాడి డబ్బులు కానుకగా స్వీకరించారు.

## శివ వీధి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు

జగిత్యాల టౌన్, మార్చి14, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలో శివవీది ఆర్యవైశ్య సంఘము వారి ఆధ్వర్యంలో హెూలీ ఉత్సవాలు ఘణంగా జరుపుకున్నారు హెూలీ వేడుకల సందర్భంగా నృత్యాల మధ్య





ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వుటూరి నవీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, శివ వీధి ఆర్య వైశ్య సంఘం ఆధ్యక్షులు కోటగిరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**- జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు**

జగిత్యాల బ్యూరో, మార్చి14, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది తో కలిసి ఉత్సహంగా






సంతోషంగా హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు. హెూలీ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హెూలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తున్నాము అని ఎస్పి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాలలో హెూలి పండగ పూట విషాదం..

**గ్రామీణ మండలం వెల్దుర్తి భావోజిపల్లి శివార్లలో ఎస్సారెస్పీ కెనాల్‌లో ఈతకు వెల్లి సాగర్ గౌడ్ అనే వ్యక్తి మృతి**
**మిత్రులతో హెూలీ ఆడి కెనాల్ లో స్నానానికి దిగిన సాగర్, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గల్లంతైన సాగర్**

జగిత్యాల రూరల్, మార్చి14, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా గ్రామీణ మండలం ని వెల్దుర్తి బావాజీ పల్లి గ్రామంలోని వెల్దుర్తి





డీ-64 ఎస్సారెస్పీ కెనాల్ లో ఈతకు వెల్లి సాగర్ గౌడ్ అనే యువకుడు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాడు శుక్రవారంరోజు మిత్రులతో హెూలీ ఆడిన అనంతరం కెనాల్ లో స్నానానికి దిగగా, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో సాగర్ గల్లంతు కాగా మిగతావారు ఒడ్డుకు చేరారు. గల్లంతైన యువకుడి కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలించగా కొద్ది దూరం కొట్టుకుపోయి మృతి చెందాగా మృతదేహాన్ని. బయటకు తీశారు.

## సాయిబాబా ఆలయంలో పౌర్ణమి కార్యక్రమాలు

చొప్పదండి, మార్చి 14(ప్రజా జ్యోతి):
పౌర్ణమి సంధర్భంగా సాయిబాబా మందిరంలో సాయి ప్రధాన ఆలయ మూలవిరాట్ కు శుక్రవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరిగాయి.ఆదివారం రోజున సాయిబాబా ఆలయ విగ్రహ ప్రతిష్టాపన 2వ వార్షికోత్సవం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆలయ కమిటి కోరింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం మల్లికార్జున్, కోశాధికారి దండె లింగన్న, సంయుక్త కార్యదర్శి దూస రాము, తాటిపెల్లి అంజయ్య, బ్రహ్మణపెల్లి నాగరాజు, కొంజర్ల రవి తదితరులు పాల్గొన్నారు.



## జాయ్ ఫామిలీ కిట్టి ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఆశ్రమం నందు జాయ్ ఫామిలీ కిట్టి ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు . ప్రేమానురాగాలతో, ఆత్మీయతలకు ప్రతీకగా రంగులు చల్లుకుంటు , బంధాలను చాటిచెబుతు సమైక్యతకు ప్రతిరూపంగా నిలిచే పండగ హెూలీని జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆయిల్ శాఖ అదక్షుడు ప్రతాపని నర్సింహారావు , శైలజ , గణేష్ , మహేష్ , నీలిమ , వేముల కృష్ణ , అరుణ కుమార్ , ఉ ష , చందు , స్వాతి , రిషిత , దేవరశెట్టి శైలజ తదితరులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజు మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



మెగాస్టార్ చిరంజీవికి యునైటెడ్ కింగ్డమ్ ప్రతిష్ఠాత్మక "లైఫ్ టైం అఛీవ్ మెంట్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ సర్వీస్"పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు.సినిమా,ప్రజా,సంఘ సేవా రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా చిరంజీవిని ఈ జీవితకాల సాఫల్య పురస్కారానికి ఎంపిక చేశామని అధికార లేబర్ పార్టీకి చెందిన ఎంపీలు నవేందుమిశ్రా,సోజన్ జోసఫ్,బాబ్ బ్లాక్ మెన్ ప్రకటించడం జరిగిందన్నారు.సినిమా హీరోగా లక్షలాది మంది ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొని మెగాస్టార్ గా కీర్తించబడుతున్న చిరంజీవి బ్లడ్,ఐ బ్యాంకులు నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.పద్మవిభూషణ్ పురస్కారంతో భారత ప్రభుత్వం గౌరవించిందని, హీరోగా,డ్యాన్సర్ గా ఆయన ప్రతిభపాటవాలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించి ప్రశంసించిందని, అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్ అందుకున్నారని మెగాస్టార్ చిరంజీవిని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.ఈనెల 19వతేదీన లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డు అందుకోనున్న చిరంజీవికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చిరంజీవి ఇటువంటి పురస్కారాలు మరెన్నో అందుకుంటూ నిండూ నూరేళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## చిన్నారులతో హెూలీ సంబరాలు జరుపుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని వారి నివాసంలో చిన్నారులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



రాయల నాగేశ్వరరావు హెూలీ సంబరాలు జరుపుకున్నారు.. పరస్పరం రంగులు పూసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని అన్నారు.. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని,ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు.. హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు..తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## వీరభద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి అంకురార్పణ.

కారేపల్లి, మార్చి14, ప్రజా జ్యోతి :



సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగు బంగారం గా పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి కళ్యాణ మహెూత్సవానికి శుక్రవారం ఆలయ ధర్మకర్త మూతి వీరభద్ర, పూజారి ముద్దొజు అశోక్ చారి ఆధ్వర్యంలో అంకురార్పణ చేశారు. ఉదయం గణపతి పూజ, కలశ స్థాపన, అఖండ దీపం, రాత్రి 7 గంటలకు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవ వేలాది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ క్రతువు నిర్వహించే అర్చకులు జరిగే ఘట్టాన్ని వివరిస్తూ కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని తమ మొక్కలు చెల్లించుకున్నారు. జన్మకో శివరాత్రి అనుచందాన ఎవరైతే ఈ యొక్క శివరాత్రి నాడు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల అభిషేక, అర్చన, జాగరణాది, భక్తి విధులతో కొలుస్తారో అటువంటి భక్తుల మహాదేవుని అనుగ్రహం కలిగి ఉంటుందని ధర్మకర్త వీరభద్రం పేర్కొన్నారు. 15వ తేదీ శనివారం సాయంత్రం రథసేవ, 16వ తేదీ ఉదయం మహిళల చేత కుంకుమ పూజ, సాయంత్రం బోనాలు, రాత్రి అగ్నిగుండ కార్యక్రమం నిర్వహణ ఉంటుందన్నారు. కళ్యాణ మహెూత్సవ మహా పర్వదినం నాడు మహాదేవుని పంచామృతాభిషేకం జరిపించి భగవత్ కైంకర్యములలో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తే హెూలీ

### నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా హెూలీ సంబరాలు



అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి:

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే హెూలీని నియోజకవర్గ వ్యాప్తంగా చిన్నారులు, యువత ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఈ పండుగ రోజు ప్రత్యేకంగా పూజలను నిర్వహించి, తీపి వంటకాలను చేసుకుని ఆరగించారు. రాజకీయనేతల నుంచి అధికారులు, సామాన్య ప్రజల వరకూ రంగులు చల్లుకుని సంబరంగా ఈ హెూలీ వేడుకలో పాల్గొన్నారు.



# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

### మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల





పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హూరైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు.

మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి , పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం స్థానిక పి ఆర్ టీ యూ తెలంగాణ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2025 తెలంగాణ వాల్ కేలండర్ ను టిపిసిసి అధికార ప్రతినిధి , పి ఆర్ టీ యూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన స్కూల్ అసిస్టెంట్స్ ప్రమోషన్స్ యందు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ , ఎస్టీలకు అన్యాయం జరగడాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి , ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలోనే నూతన వరవడిగా లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్స్ యందు రోస్టర్ పాటించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి , ఎస్సీ , ఎస్టీలకు తెలంగాణ వ్యాప్తంగా 1000 మందికి ప్రమోషన్స్ ఇప్పించిన ఘనత మనదే అని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ , ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మద్దెల వీరస్వామి , రాష్ట్ర నాయకులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ముకర రాంబాబు , తెలంగాణా గిరిజన ఉపాధ్యాయ సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్ , మాలోత్ భద్రు నాయక్ , రాష్ట్ర నాయకులు ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ , స్పాస్ సంఘము బాధ్యులు వివేక్ , పొట్ల నాగేశ్వరావు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు , పి ఆర్ టి యు తెలంగాణ శ్రావణ్ రెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దుబ్బాకుల శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగులవంచ చంద్రశేఖర్ , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రశేఖర్ , రాష్ట్ర కార్యదర్శి మట్టా శ్రీనివాసరావు ,



జిల్లా గౌరవధ్యక్షుడు కె అనిల్ కుమార్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు ముత్తినేని సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేందర్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రఘు రెడ్డి , హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ , పి ఆర్ టి యు తెలంగాణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో విద్యుత్తుకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు

### విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ముందస్తు వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం 33/11 కెవి పిండిప్రోలు అనుసంధానం చేస్తూ ప్రత్యామ్నాయ కొత్త 33 కెవి



ఇంటర్లింక్ లైన్ విజయవంతంగా ఖమ్మం ఎస్ఈ , ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఛార్జ్ చేశారు. ఈ ఇంటర్ లింకింగ్ లైన్ వలన పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయి పేట ఉపకేంద్రాలకు కూడా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఇప్పుడు, ఆరెంపుల, కూసుమంచి మరియు మరిపెడ 132 కెవి సభ స్టేషన్ మూడు వైపుల నుండి విద్యుత్ సరఫరా అందించడానికి సాధ్యమవుతోంది, దీని వలన ఈ ఏదైనా కారణాల వల్ల లైన్లో సాంకేతికంగా లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయాలో కలిగినప్పుడు , ఈ ప్రత్యామ్నాయ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి , ఎంతగానో దోహద పడుతుంది అన్నారు. ఈ కొత్త లైన్ ద్వారా లోడ్ నిర్వహణ మరియు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ , సిహెచ్ నాగేశ్వరావు, ఎ డి ఇ, ఎదులాపురం,బి.రామకృష్ణ , తిరుమలాయ పాలెం శ్రీ ఆర్ భాస్కర్ , కిలారు నాగేశ్వరరావు సీనియర్ లైన్ స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అమలుకాని హామీలిచ్చి ... ఆపై చేతులెత్తేశారు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుంది


### ప్రజలకు మాత్రం ఏ పథకం అమలు కావట్లేదు

### ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం.. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే...

### బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, అశ్వారావుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి :

ఎన్నికల్లో గెలవడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కాని మోసపూరిత హామీలు ఇచ్చి ఆపై చేతులెత్తేసారని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మామిళ్ల వారి గూడెం గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొని ఆయన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందని, అధికారంలోకి రావాలనే కాంక్షతో అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు. వారిచ్చిన హామీలు అమలు చేయలేమన్న విషయం వారికి ముందే తెలుసని , కాంగ్రెస్ నాయకులకు మాత్రం దోచుకుందాం... దాచుకుందాం అనే పథకం పక్కాగా అమలవుతుందని, పేదవారికి మాత్రం ఎటువంటి సంక్షేమ పథకాలు దరిచేరట్లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లో చర్చించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎవరు అధైర్య పడవద్దని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఈరోజు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అంతే స్థాయిలో గౌరవం దక్కే బాధ్యతను తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, సీనియర్ నాయకులు మందపాటి రాజా మోహన్ రెడ్డి, చిన్న సత్యనారాయణ, తాండ్ర యుగంధర్, కూరపాటి నరేష్ , మిండా శ్రీనివాసరావు, పొట్ట రాము, తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణి మండలం లో ఘనంగా హెూలీ సంబరాలు.

కారేపల్లి, మార్చి 14, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా శుక్రవారం హెూలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా





నిర్వహించారు.చిన్నా,పెద్ద, యువతీ,యువకులు,అధికారులు,ఉద్యోగులుఅనే తేడాలేకుండా అందరూ హెూలీ వేడుకలను కలిసిమెలిసి ఆనందంగా జరుపుకున్నారు.ఒకరికొకరు రంగులు చల్లుకొని పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామాల్లోని ఆయా వీధుల్లో బ్యాండు మేళాలతో నృత్యాలు చేసుకుంటూ హెూలీపండుగను జరుపుకున్నారు. యువతి,యువకులు, మహిళలు గ్రామ వీధులు,కాలనీలలో తిరుగుతూ రంగులు పోసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.విద్యా సంస్థల వసతి గృహాలలో విద్యార్థులు రంగులు పూసుకొని హెూలీ సంబరాలు జరుపుకొని ఆనందం వ్యక్తం చేసుకున్నారు.

## మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గం

**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**

**సిపిఐ ఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ**

భద్రాచలం టౌన్, మర్చి 14, ప్రజాజ్యోతి :

సమస్త మానవాళికి మార్క్స్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి. నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్ల్ మార్క్స్ 142వ



వర్ధంతి సభను నిర్వహించారు.తొలుత చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్క్స్ గ్రంథమే ప్రత్యమ్నాయం అని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలకు సామ్రాజవాదాలు అవలంభిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్స్ ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు, డి సీత లక్ష్మి, సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు,కుంజా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర, కోరాడ శ్రీనివాసరావు, రవి డి రామకృష్ణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం ఎన్నిక

### డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా

అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎండి మూర్తుజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆ సంఘం సమావేశం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా, డివిజన్ లకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పట్టణానికి చెందిన



సీనియర్ కళాకారుడు మూర్తుజా డివిజన్ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించనున్నారని రాష్ట్ర సంఘం బాధ్యులు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షుడు తో పాటు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మూర్తుజాను జిల్లాలోని కళాకారులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ,మార్చి 14 (ప్రజా జ్యోతి):
చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయం లో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక



పూజలు చేశారు. అమ్మవారిని సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యి అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఉంజల్ సేవ నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అనంతరం హెూలీ వేడుకలు నిర్వహించారు.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల, మార్చి 14 (ప్రజాజ్యోతి): వాన కొండయ్య గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం శుక్రవారం అంగరంగా వైభోగంగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి లు విచ్చేశారు. సంప్రదాయకంగా వస్తున్న ఆచారం ప్రకారం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు,



తలంబ్రాలు, అక్షింతలు గ్రామ పెద్దల సమక్షంలో తీసుకొని ఊరేగింపుగా పొట్టిగుట్ట తండా గ్రామం వద్ద ఉన్న పవిత్రమైన వానకొండయ్య గుట్టకు తీసుకొస్తారు. ఈ కళ్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఈ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, అక్షింతలను సంప్రదాయం ప్రకారం గ్రామంలో ఉన్న చిన్నాపెద్దల తో కలసి డప్పు సప్పుల్లతో మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకొచ్చారు. అలా ఊరేగింపుగా తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను మొదటగా గుట్టకు కూసింత దూరంలో కడవెండి గ్రామంలో ఉన్న హనుమాన్ టెంపుల్ కి తీసుకెళ్లి పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి బయలు దేరి ట్రాక్టర్లో మగ్గం వేస్తూ స్వామి నీ గుహల్లో వెలిసిన శ్రీ వానకొండయ్యా లక్ష్మీనరసింహస్వామి నీ వేద పండితుల మంత్రోత్సవాల అనంతరం ఎమ్మెల్యే స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొని పూజలు చేసి పట్టువస్త్రాలు ,తలంబ్రాలు, అక్షింతలను సమర్పించడంతో పూజారులు యశస్విని ఝాన్సీ రెడ్డిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, ప్రజలు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డా అరుణ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే








సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ అంజలి , 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , భాజిని వీరయ్య లు పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు . అనుకున్న దాన్ని ఆచరణ పెట్టి ఒక మార్గంలో నడవాలని ఉద్దేశంతో మహిళలందని ఏకం చేసి ఇంత చక్కటి ప్రోగ్రాం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు . ఏ ఇంట్లో స్త్రీలు ఉంటారో ఆ ఇంటిని లక్ష్మీదేవి వరిస్తుందని , పురుషులతోపాటు అన్నిట్లో సమానంగా ఉంటూ ఎన్నో కష్టలు దాటుకుని ముందడుగు వేసుకుంటూ కుటుంబం అనే బాధ్యతను మోస్తూ సంసారాన్ని , కుటుంబాన్ని సక దిద్దుకుంటూ మహిళలు ఉంటారు . ఆడవాళ్లగా పుట్టడం దేవుడు మహిళలకు ఇచ్చిన ఒక గొప్ప వరమని , స్త్రీ లేనిదే జననం లేదని , స్త్రీ అంటే ఒక మహాశక్తి అని స్త్రీలకు ఏ అన్యాయం జరిగినా మహిళలందరూ ఏకమై పోరాడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ దొడ్డ భవాని , ట్రెజరర్ సోయం శైలజ , సింగర్ కొమరం సాంజిత , పడిగా హైమావతి , కనితి భవాని , విజయ , భరతనాట్ కళాకారుని గొగ్గుల నీలిమ , ప్రొఫెసర్ నరసమ్మ , డాక్టర్ సూరమ్మ , కుర్సం సీతారాములు , అరుణ్ , చంద్రయ్య , వజ్రామారావు , పెనక స్వామి , దొడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# సిరులు కురిపిస్తున్న శక్తి సీడ్ వరి సాగు...

### బొమ్మనపల్లిలో దాదాపు 50ఎకరాల్లో రైతుల సాగు.. పెట్టుబడితో పాటు శ్రమ తోడైతే అధిక లాభాలు..

చిగురుమామిడి మార్చి 14(ప్రజా జ్యోతి)
ఆడ,మగ వరిసాగు శక్తి హైబ్రిడ్ వరి.. రైతుల ఇంట సిరులు కురిపిస్తున్నదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.సాగులో



పెట్టుబడితోపాటు శ్రమకూడా కాస్తంత ఎక్కువైనా,అంతిమంగా అధిక లాభాలను పొందవచ్చని రైతులు చెబుతున్నారు.ఒకప్పుడు కొన్ని జిల్లాలకే పరిమితమైన హైబ్రిడ్ (ఆడ-మగ) వరిసాగు పల్లెల్లోను రైతన్నలు సాగు చేస్తున్నారు.మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో సాగునీరు పుష్కలంగా ఉన్న పలువురు రైతులు కొన్ని సంవత్సరాలుగా ఈ ఆడ మగ వరి సాగు చేస్తున్నారు.యాసంగి సీజన్లో ఆడ,మగ వరి విస్తృతంగా దిగుబడి వస్తుందని రైతులు ఆసక్తి చూపుతున్నారు. శక్తి సీడ్ కంపెనీ ప్రతినిధులు సాగుకు కావాల్సిన



సలహాలు,సూచనలు,అన్ని రకాల మందులను అందిస్తూ ఉండడంతో పంట పండించడం రైతులకు ఈజీగా మారింది అంటున్నారు.అంతేకాకుండా అధిక ధర చెల్లిస్తూ దిగుబడులను కూడా కొనుగోలు చేస్తున్నాయి. ఫలితంగా చాలామంది రైతులు ఆడ, మగ వరిసాగును ఎంచుకుంటున్నారు.సాధారణ వరిసాగుతో పోలిస్తే,ఇందులో కొంత కష్టం ఉన్నా,అధిక లాభాలు తెచ్చి పెడుతుండటంతో హైబ్రిడ్ సాగువైపే రైతులు మొగ్గు చూపుతున్నట్లు బొమ్మనపల్లి శక్తి సీడ్ ఆర్గనైజర్ దరిపెల్లి శ్రీనివాస్, రైతు దరిపెల్లి రాజయ్యలు తెలిపారు.దాదాపు 15సంవత్సరాలుగా ఆడ,మగ హైబ్రిడ్ వరి సాగులో తాను పనిచేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.బొమ్మనపల్లి గ్రామంలో దాదాపు 50ఎకరాల్లో శక్తి సీడ్ ఆడ మగ,వరి సాగు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మాదిగ దండోరా నిరసన దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...

టేకుమట్ల మార్చి 14 ప్రజాజ్యోతి న్యూస్
టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ చేస్తున్న మాదిగ దండోరా నిరసన దీక్షలో పాల్గొన్ని తన మద్దతు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాటం దాదాపు 35 సంవత్సరాలయ్యింది. సుదీర్ఘ పోరాటంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినప్పటికి, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎట్టకేలకు ఈ వర్గీకరణకుఅనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వాలకే వర్గీకరణ చేయమనివిస్తృతమైన అధికారాలు ఇస్తూ తీర్పునిచ్చి దాదాపు 9 నెలలకాలంకావస్తున్నప్పటికి ఇప్పటికీ పురోగతిసాదించకపోవడం ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణి కనపడుతుంది.ఇలాంటి విషయాన్ని అన్నీ రాజకీయపార్టీలను,అన్ని వర్గాలను పిలిచి మాట్లాడి అభిప్రాయం చెప్పాలి.కాని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పిన తరువాత అన్ని వర్గాలను పిలవడం వారి దుర్మార్గ ఆలోచనకి సంకేతం.వారి పోరాటం చేసిందే జనాభా ప్రకారం మా రిజర్వేషన్ మాకు కావాలని చేశారు.మరో అన్యాయంచేయడానికి రాష్ట్రప్రభుత్వంతెరలేపింది.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వీళ్ళు చేస్తున్న న్యాయపోరాటానికిసంపూర్ణమైనమద్దతు,వారి న్యాయ పోరాటానికి న్యాయం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమం



లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఆకునూరి తిరుపతి,ఆదిరఘు,ఉద్దమారిమహేష్,గువ్వాడి లక్ష్మణ్ ఎండి అక్రమ్,నిమ్మల స్వామి, నానవేణి కుమార్, రాయకొమురు కూకట్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## శివ్వంపేట మండలంలో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు

### అన్ని గ్రామాల్లో బందోబస్తు నిర్వహించిన శివ్వంపేట పోలీసులు

చట్టం న్యూస్ శివ్వంపేట
తెలంగాణ ప్రజలు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూలీ పండుగలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లోని వ్యాపారవేత్త గౌరెల్లి వెంకట నరసింహారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత స్వామి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, వంజరి




ప్రజలు హెూలీ పండుగ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఒకరోజు ముందుగానే కామ దహనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగింది.హెూలీ పండుగ వేడుకల్లో పార్టీలకతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల్లో మీ ప్రజలు జరుపుకున్నారు.హెూలీ పండుగ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రమణ గౌడ్,జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, వారాల గణేష్,మల్లేష్ యాదవ్, ఈసారపు రాజు గౌడ్,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,మంజరి నాగభూషణం,మెతుకు మల్లేష్,బిజెపి మండల శాఖ అధ్యక్షులు పెద్దపులి రవి,ప్రముఖ కొండల్,దొడ్ల అశోక్,బాసంపల్లి కృష్ణ గౌడ్.బాసంపల్లి రామా గౌడ్.త్రినేష్ గౌడ్.హెూలీ పండుగ సందర్భంగా శివ్వంపేట మండలంలో పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.హెూలీ పండుగ సందర్భంగా అన్ని గ్రామాలలో పెద్దలు చిన్నారులతో అన్ని గ్రామాలు రంగు రంగుల వెల్లువ తో కళకళలాడాయి.అన్ని గ్రామాల్లో హెూలీ పండుగ వాతావరణం నెలకొంది.హెూలీ పండుగ సందర్భంగా మండల తహసిల్దార్ కమలాద్రి,సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి,ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా.మండల విద్యాధికారి కే.బుచ్చా నాయక్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి,రవి,గౌరవ అధ్యక్షులు,ఇసు గారి మల్లేష్,జూనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాసంపల్లి నరసింహ గౌడ్,స్థానిక జర్నలిస్టులు మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది,

## వైభవంగా ముప్పారం శ్రీ వెంకటేశ్వర స్వామికళ్యాణం

### - పెద్ద ఎత్తున్న పాల్గోన్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు

నిడమనూరు,మార్చి 14(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో శాలివాహన కాలంనాటి పురాతన దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక



బ్రహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున స్వామి వారి అమ్మవార్ల కళ్యాణం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని అర్చకులు ప్రతాపపురం వెంకటాచార్యులు, ప్రతాపపురం రామచార్యుల సమక్ష్యంలో యజ్ఞాచార్యులు ప్రతాపపురం మత్స్యగిరి స్వామి వారు వేద మంత్రోచ్చరణల పడుమ స్వామి వారు అమ్మవార్లకు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి తిరుకళ్యాణం జరిపించారు. ఆలయంలో ముందుగా పెద్ద కోవెలకు వేంచేయుట తోళక్కం, ద్రావిడ ప్రబంధ పారాయణం, ప్రాభోదిక, ప్రబంద సేవాకలం,గరుడ సేవ, పరమపద ఉత్సవం, చాత్మర,అంకురార్పణ,గరుడముద్ద(ధ్వ.ఆరోహణ) నిర్వహించారు. ఈ కళ్యాణానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన చిన్న కొటిరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వివిధ ప్రాంతాలతో పాటు చుట్టపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున్న తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 5000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి అమ్మవార్లను సంస్కృతిక కార్యక్రమాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు.హాజరైన భక్తులకు ఆయల నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ స్థానిక నాయకులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.



## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

నాగిరెడ్డిపేట్,మార్చి 14(ప్రజాజ్యోతి)
హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ తీర్పునిచ్చినట్లు కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామానికి చెందిన కర్రె రామకృష్ణయ్యకు అదే వర్గానికి చెందిన కర్రె రాజయ్యకు కొన్నేళ్లుగా భో వివాదం ఉంది. ఈ విషయమై అక్టోబరు 17, 2020న కులపెద్దల సమక్షంలో మాట్లాడటానికి కొడుకు ప్రవీణ్ తో కలిసి పంచాయితీకి వెళ్లారు. పంచాయితీలో మాట్లాడుతుండగానే ఆగ్రహానికి గురైన కర్రె రాజయ్య.. కర్రతో రామకృష్ణయ్య తల, నడుముపై కొట్టడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే రామకృష్ణయ్యను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య బాలమణి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే రాజయ్య నేరం చేసినట్టుగా పోలీసులు కోర్టులో రుజువు చేయడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

## ప్రమాదం జరుగు స్థలంలో పుచ్చకాయల దుకాణం

### స్పందించని జిపి అధికారులు

### ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాహనదారుల్లో గుబులు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 14:
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద గల మూలమలుపులో ప్రమాదకర పరిస్థితుల మధ్య పుచ్చకాయల దుకాణం ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందికర



పరిస్థితులను ఎదుర్కొంటున్నారు ఆదమరిచినట్లయితే ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రతి నిమిషం బిక్కుబిక్కుమంటున్నారు ఇప్పటికైనా సంబంధిత జిపి అధికారులు స్పందించి అట్టి దుకాణాన్ని తొలగించి స్థలాన్ని ఖాళీ చేయాలని ఖాళీ చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## కులమతాలకు అతీతంగా హెూలీ సంబరాలు

### మాజీ ఎం పి టి సి అనురాధ బాల్ రాం

అల్లాదుర్గం మర్చి 14 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం.. మండల వ్యాప్తంగా ప్రజలు, హెూలీ సంబరాలు కుల మతాలకు అతీతంగా వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. హెూలీ



పండుగ పరిష్కరించుకొని శుక్రవారం మండలంలోని ప్రతి గ్రామంలో ఏ వీధి చూసిన హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు యువతీ యువకులు, పెద్దలు, రంగుల్లో మునిగితేలారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కాన్సిరాం నగర్ కాలనీలో మాజీ ఎంపిటిసి అనురాధ బలరాం ఆధ్వర్యంలో మహిళలు , రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ, అంగరంగ వైభవంగా హెూలీ పండుగ జరుపుకున్నారు.అలాగే కాలనీలో యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హెూలీ జరుపుకుంటూ కాలనీలో సందడి చేశారు. . మండల పరిధిలోని చిల్వర్,బహిరన్ దిబ్బ గ్రామాలల్లో యువ నాయకులు హెూలీ వేడుకలు జరుపుకున్నారు . చిన్న పెద్ద తేడా లేకుండా యువకులు, చిన్నారులు రంగులు చల్లు కుంటూ , హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హెూలీ పండుగ నిర్వహించారు.

## రైస్ మిల్లర్స్ చేయూతతో రంజాన్ కిట్ల పంపిణి

మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):
సామాజిక సేవలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం ప్రశంసనీయమన్నారు సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ . రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్ల చేయూతతో రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వాళ్ళు సర్వమత సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర



పరిస్థితుల్లో కూడా అండగా నిలచారన్నారు.భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాల ని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు.యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. అనంతరం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ బాబీ, రంగా లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీ పాషా, షబ్బీర్, సాజిద్, ఫిరోజ్, జున్ను, తదితరు లు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967